0933520440
09305978486
09794359502

PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 256 విశాఖపట్నం, 27 జూలై 2023 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

తూర్పుకాపులకు ఓబీసీపై జీవీఎల్ ప్రశ్న

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): తూర్పు కాపులు, శిష్టకరణాలు, కళింగ వైశ్యులు మరియు సాండీలకు ఓబీసీ హోదా పొందడంలో తన ప్రయత్నాలను కొనసాగిస్తున్న క్రమంలో ఈ కులాలను ఓబీసీల కేంద్ర జాబితాలో చేర్చేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి సిఫారసు వచ్చిందా అని బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు ఈరోజు పార్లమెంట్‌లో కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్ ను ప్రశ్నించారు.దీనిపై మంత్రి స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఈ విషయమై ఎలాంటి సిఫారసు రాలేదనీ స్పష్టం చేశారు.

జీవీఎల్ ఈ విషయం పై సప్లిమెంటరీ ప్రశ్నలు వేస్తూ, ఓబీసీల సెంట్రల్ లిస్ట్‌లో ఏ కులాన్నైనా చేర్చాలంటే అనుసరించాల్సిన విధానం పై కేంద్ర సామాజిక న్యాయ శాఖ సహాయ మంత్రి ప్రతిమా భౌమిక్ ను ప్రశ్నించారు.

దానికి మంత్రి సమాధానమిస్తూ.. OBCల సెంట్రల్ లిస్ట్‌లో ఏదైనా కొత్త కులాన్ని చేర్చాలంటే రాష్ట్ర ప్రభుత్వం మొదటి దశలో అన్ని డాక్యుమెంటరీ రీసెర్చ్ ఆధారాలతో కూడిన నుండి నిర్దిష్ట సిఫార్సు అవసరమని మంత్రి చెప్పారు.తరువాత NCBC సిఫార్సును పరిశీలించి కేంద్ర ప్రభుత్వానికి తగిన సిఫార్సును చేస్తుందనీ,ఈ సిఫార్సును స్వీకరించిన తర్వాత ఆయా కులాలను ఓబీసీల కేంద్ర జాబితాలో చేర్చడానికి కేంద్ర ప్రభుత్వం సిఫార్సులను అనుకూలంగా పరిశీలిస్తుంది అని తెలియచేశారు..

ఈ విషయంపై బిజెపి ఎంపి జివిఎల్ నరసింహారావు మాట్లాడుతూ, ఈ విషయంలో ఎన్‌సిబిసి స్వయంచాలకంగా చర్య తీసుకోవాలని మరియు ఈ

(మిగతా 2లో)

ఆయన మాట్లాడాలంటే అవిశ్వాసమే మార్గమా ?

మణిపూర్ హింసపై కేంద్ర ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేలా పార్లమెంటులో వ్యూహాత్మకంగా వ్యవహరించాలని INDIA కూటమి నేతలు నిర్ణయించారు. ఎంత పట్టు పడుతున్నా ప్రధాని సమాధానం ఇచ్చే అవకాశం లేకపోవడంతో విపక్షాలు కీలక నిర్ణయానికి వచ్చాయి. మణిపూర్‌పై మోదీ నోరు విప్పాలంటే అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడమే మార్గమని డిసైడయ్యాయి. తీర్మానానికి జవాబిచ్చే సమయంలోనైనా ప్రధాని మణిపూర్‌పై మాట్లాడతారని ప్రతిపక్షాల వ్యూహంగా కనిపిస్తోంది. అవిశ్వాసం పెట్టేందుకు అవసరమైన 50 మంది సభ్యుల సంతకాలతో తీర్మానం డ్రాఫ్ట్ సిద్ధమైంది. అయితే, అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడం ద్వారా మణిపూర్ హింస సహా అనేక కీలక అంశాలపై చర్చించే అవకాశం లభిస్తుందని విపక్ష కూటమి భావిస్తోంది. కానీ.. మణిపూర్ హింసపై చర్చకు సిద్ధమని చెప్పున్న ప్రభుత్వం పార్లమెంట్‌లో బిల్లులు ప్రవేశపెట్టి చర్చిస్తోంది. ఈ క్రమంలో మణిపూర్‌పై చర్చకు తాము ఏ మాత్రం భయపడటం లేదని బీజేపీ అగ్రనేతలు ఇప్పటికే ప్రకటించారు. ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడం వల్ల ఎలాంటి మార్పు ఉండదని.. 2018-19 ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానం తీసుకొచ్చాయని.. అయితే, 2019 ఎన్నికల్లో బీజేపీ సీట్లు 282 నుంచి 300కి పెరిగాయని, మళ్లీ వారే తీసుకురావాలనుకుంటున్నారని.. ఈసారి 350కి పైగా సీట్లు వస్తాయని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు.

అయితే, ఈ బిగ్ డిసెషన్ కు ముందు.. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఐదేళ్ల క్రితం 2018లో పార్లమెంట్ లో అవిశ్వాసం సందర్భంగా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. సరిగ్గా 2019 ఎన్నికలకు ముందు.. 2018 వర్షాకాల సమావేశంలో ప్రతిపక్షాలు

(మిగతా 2లో)

లంకెలపాలెం వద్ద రైల్వే అండర్ పాస్‌కై ఎంపీ విజ్ఞప్తి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి మండలం సత్యన్నారాయణ పురం రైల్వే అండర్ పాస్ నిర్మాణ పనులకు, లంకెల పాలెం రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కి లిఖిత పూర్వకంగా వినతి పత్రాన్ని అనకాపల్లి పార్ల మెంటు సభ్యురాలు డాక్టర్ సత్యవతి అందజేశారు.సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అధికారులు ఇప్పటికే పూర్తి రైల్వే నిధులతో నిర్మాణాలు చేపట్టడానికి అనుమతులు

(మిగతా 2లో)

కామన్ వర్శిటీ ఎంట్రన్స్‌పై విజయసాయి అనుమానాలు

న్యూఢిల్లీ: కామన్ యూనివర్శిటీ ఎంట్రెన్స్ టెస్ట్ (సీయూఈటీ) ఎలాంటి లోపాలకు తావు లేకుండా అత్యంత పకర్భందీగా జరుగుతుందని కేంద్ర విద్యా శాఖ సహాయ మంత్రి సుభాష్ సర్కార్ తెలిపారు. రాజ్యసభలో బుధవారం వైఎస్సార్సీపీ సభ్యులు విజయసాయి రెడ్డి ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) సీయూఈటీని నిర్వహిస్తుందని తెలిపారు. సీయూఈటీ తాత్కాలిక ఆన్సర్ కీలో పొందుపరచిన అనేక జవాబులు తప్పులు తడకగా ఉన్న విషయంవాస్తవమేనా అంటూ శ్రీ విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి సుదీర్ఘ వివరణ ఇచ్చారు. ఉమ్మడి యూనివర్శిటీ ప్రవేశ పరీక్షకు సంబంధించి వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసిన తాత్కాలిక ఆన్సర్ కీలో 570 జవాబులను సబ్జెక్టు నిపుణులు పరిష్కరించి జవాబులను సవరించినట్లు ఆయన వెల్లడించారు.

కామన్ వర్శిటీ ఎంట్రెన్స్ టెస్ట్‌లో మొత్తం 61 సబ్జెక్టులకు సంబంధించి 2305 ప్రశ్నపత్రాల్లో 1,48,520 ప్రశ్నలు ఉన్నట్లు మంత్రి తెలిపారు. ఈ ప్రశ్నలకు సంబంధించి విడుదల చేసిన తాత్కాలిక ఆన్సర్ కీలలో అభ్యర్థులు 3886 ఆన్సర్ కీలను చాలంజ్ చేశారు. తాత్కాలిక

(మిగతా 2లో)

నూతన విద్యా విధానం ఎంతో ప్రయోజనకరం : గిరిజన వర్శిటీ వీసీ కట్టమణి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అమలు చేస్తున్న నూతన విద్యా విధానం నైపుణ్యాలతో కూడిన యువతను తీర్చిదిద్ది సమాజానికి అందించడానికి ఉపయోగంగా నిలుస్తుందని కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య టీవీ కట్టిమణి అన్నారు బుధవారం నగరంలోని ఒక హోటల్లో నూతన విద్యా విధానం 2020 అమలు చేసి మూడు సంవత్సరాల పూర్తయిన సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆచార్య కట్టమని మాట్లాడుతూ విద్యార్థికి ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థి సామర్థ్యాలు ఆసక్తులకు అనుగుణంగా కోర్సులను ఎంపిక చేసుకునే స్వేచ్ఛ నూతన విద్యా విధానంలో ఉంటుందని చెప్పారు విద్యార్థులు తనకు నచ్చిన కోర్సులను ఎంపిక చేసుకుని సంబంధిత రాష్ట్ర అంశాలలో నిపుణులుగా మారడానికి అవకాశం ఉందన్నారు రానున్న రెండు దశాబ్దాల కాలంలో యువతను నైపుణ్యాలతో సుసంపన్నం చేసే శక్తి నూతన విద్యా విధానం కలిగి ఉందని చెప్పారు నైపుణ్యాలు కలిగిన యువతను సిద్ధం చేయడంలో వైనాను భారత్ అభిగమిస్తుందని చెప్పారు గత మూడు సంవత్సరాలుగా నూతన విద్యా విధానం అమలు చేయడం వలన విద్యాభ్యాసానికి ఉపాధి కల్పనకు మధ్య ఉన్న అమాదాన్ని రూపుమాపడానికి అవకాశాలు ఏర్పడ్డాయని వివరించారు విద్యా వ్యవస్థను పరిశ్రమలకు అనుసంధానం చేస్తూ తదనగుణంగా యువతను సిద్ధం చేసే అవకాశం ఏర్పడిందన్నారు నూతన విద్యా విధానంలో ప్రతి విద్యార్థి ప్రత్యక్ష శిక్షణ అవకాశం ఏర్పడుతుందని చెప్పారు తద్వారా మెదడు మనసు అనుసంధానింపబడి స్వయంగా లక్ష్యాలను సాధించడం వీలవుతుందని దీనిని ఇప్పటికే సాధించడం మనం చూస్తున్నామన్నారు అదేవిధంగా నూతన విద్యా విధానం ఫలితంగా ప్రతి సంవత్సరం సిలబస్సు మార్పు చేసుకునే అవకాశం ఉంటుందని పరిశ్రమల అవసరాలకు వర్తమాన సమాజ అవసరాలు కనబడడం గా యువతను తీర్చిదిద్దడం జరుగుతుందని చెప్పారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చూసాల తీర ప్రాంతం ఉందని దీనిని అవకాశాల వేదికగా యువత మార్చుకోవాలని అన్నారు అదేవిధంగా స్థానికంగా ఉత్పత్తి చేసే వ్యవసాయ ఉత్పత్తులకు విలువను జోడిస్తూ సంపాదన సృష్టించడం అవసరమన్నారు ఇటువంటి అంశాలపై యువతకు అవగాహన కల్పిస్తూ తీర్చిదిద్దే అవకాశం నూతన విద్యా విధానంలో ఉందని కట్టిమని చెప్పారు.

ఏడాది కాలంలో సొంత క్యాంపస్కు సిటియు మారనుందని వీసీ ఆచార్య టీవీ కట్టమని చెప్పారు రాష్ట్ర ప్రభుత్వం పర్చిటీ ఏర్పాటుకు 561 ఎకరాల భూమిని కేటాయించి తమకు అందించడం జరిగిందని చెప్పారు ప్రస్తుతం మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తూ నిర్మాణానికి సంస్థ ఎంపిక జరుగుతోందని అన్నారు కొద్ది నెలల్లో పనులు ప్రారంభిస్తామని ఏడాది కాలంలో

(మిగతా 2లో)

ఇనార్బిట్ మాల్ శంకుస్థాపన ఏర్పాట్లు పరిశీలించిన జివిఎంసి కమిషనర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఇనార్బిట్ మాల్ శంకుస్థాపన ఏర్పాట్లను త్వరితగన పూర్తి చేయాలని జివిఎంసి కమిషనర్ సీ ఎం సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన 5వ జోన్, 45వ వార్డు పరిధిలోని కైలాసపురం రోడ్లో ఏర్పాటు చేయనున్న ఇనార్బిట్ మాల్ శంకుస్థాపన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్రంలో మొదటి ఇనార్బిట్ మాల్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి చేమన విశాఖ నగరంలో ఆగస్టు 1వ తేదీన శంకుస్థాపన ఏర్పాటు చేయడం కొరకు పనులు పరిశీలించామన్నారు, ప్రస్తుతం వర్షాలు పడుతున్నందున శంకు స్థాపన ప్రాంగణం, పార్కింగ్, స్టేజి, రెస్ట్ రూమ్ తదితర ప్రదేశాలలో వర్షపు నీరు నిలువ లేకుండా చూడాలని, సమయం తక్కువగా ఉన్నందున పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశిస్తూ పలు సూచనలు చేశారు.

ఈ పర్యటనలో పట్టణ ప్రణాళిక అధికారి సునీత, ప్రధాన ఇంజనీరు రవికృష్ణ రాజు, పర్యవేక్షక ఇంజనీర్ వేణుగోపాల్, ఎసిపి రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఆ విషయంలో ఆయనదే తుది నిర్ణయం

కాకినాడ, (విశాఖ సమాచారమ్): కాకినాడ జిల్లా రామచంద్రాపురం రాజకీయం ఏపీలో రసకందాయంగా మారిన సంగతి అందరికీ తెలిసిందే.. అధికార పార్టీలో వర్గపోరు ఊహించని స్థాయికి చేరుకొన్న తరువాత మంత్రి వేణుగోపాల కృష్ణ, రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోసుల మధ్య వ్యవహారం తెగేదాకా పోయింది. తమకు ఇద్దరు కూడా ముఖ్యమేనని ముఖ్యమంత్రి జగన్ సహా వైసీపీ అధిష్ఠానం చెప్తున్నప్పటికీ పిల్లి సుభాష్ బోస్ మాత్రం బెట్టువీడలేదు.. అయితే, బోస్ వ్యవహారంపై వైసీపీ అధిష్ఠానం మరోమారు దృష్టిపెట్టింది. దీనిలో భాగంగా సీఎం జగన్.. బోస్‌ను పిలిపించి మాట్లాడారు.. చర్చల అనంతరం రామచంద్రాపురం అభ్యర్థి ఎవరో సీఎం జగన్ నిర్ణయిస్తారన్న పిల్లి.. ఎంపీగా తాను రాజినామా చేస్తానన్నందుకు.. సీఎంకు క్రమాపణ చెబుతున్నానంటూ బోస్ చెప్పారు. వైయస్సార్ సీఎంగా ఉన్నప్పుడు పిల్లి సుభాష్ బోస్ మంత్రిగా ఉన్నారు. వైయస్.జగన్‌ను ముఖ్యమంత్రిగా నియమించకపోవడంతో ఆయన మంత్రిపదవిని వదులుకుని అప్పట్లో జగన్ తరపున నిలబడ్డారు. ఉమ్మడి రాష్ట్ర రాజకీయాల్లో ఇలా నిలబడ్డవారు ముగ్గురు మాత్రమే. ఒకరు బోస్, ఇంకొకరు బాలినేని, మరొకరు కొండాసురేఖ. బోస్‌పట్ల సీఎం జగన్‌కున్న కృతజ్ఞతకూడా అదే. 2012 ఉప ఎన్నికల్లో బోస్ పోటీచేసినా.. అప్పట్లో కాంగ్రెస్ నుంచి పోటీచేసిన తోటత్రిమూర్తులు చేతిలో ఓడిపోయారు. తర్వాత 2014 ఎన్నికల్లోనూ టీడీపీ నుంచి పోటీచేసిన తోట త్రిమూర్తులు చేతిలో బోస్ ఓడిపోయారు. కాని అప్పటికే ఆయన వైయస్సార్‌సీపీ ఎమ్మెల్సీగా ఉన్నారు. టీడీ సామాజిక వర్గం కావడం, కష్టకాలంలో జగన్ తరపున నిలబడ్డంతో మిగిలిన వారితో పోలిస్తే బోస్ బాగానే పదవులు వచ్చాయి. 2019 ఎన్నికల్లో పోటీచేయకపోయినా, ఎమ్మెల్సీగా ఉన్న బోస్‌కు సీఎం మంత్రిపదవి ఇచ్చారు.

(మిగతా 2లో)

పలు నేరాల నియంత్రణపై నగర కమిషనర్ సమీక్ష

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగర పోలీస్ కమిషనర్ డా.సి.యం. త్రివిక్రమ వర్మ ఐ.పీ.ఎస్., ఈ రోజు పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో డి.సి.పి-1(ఎల్ & ఓ) వి. విద్య సాగర్ నాయుడు, ఐ.పీ.ఎస్.,, డి.సి.పి-2(ఎల్ & కే.ఆనంద రెడ్డితో పాటుగా ఏడీసీపీలు నుండి ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులతో ఏర్పాటు చేసిన ఈ నెల రివ్యూ మీటింగ్ లో ప్రతి ఒక్క పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ల పనితీరును పరిశీలించారు.లి

ఈ మీటింగులో సిపి గారు మాట్లాడుతూ ఎన్‌డిపిఎస్ రవాణా కు పూర్తి అడ్డుకట్ట వేయుటకు తగు చర్యలను తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు, ముఖ్యముగా గంజాయి పెద్దల్లను పూర్తిగా అరెస్టు చేయాలని తెలిపారు.

నగరంలో గత నెల జరిగిన రోడ్డు ప్రమాదాల మరణాల సంఖ్య పరిశీలించి ఆయా రహదారుల వద్ద చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు, రహదారి భద్రత పై దృష్టి సారించాలని, రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పట్టాలని, ట్రాఫిక్ రద్దీ లేకుండా చర్యలు తీసికోవాలని తెలిపారు.

నగరంలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో యాక్టివ్ గా ఉన్న రౌడీ షీటర్ల వివరాలు, వారిపై పెడుతున్న నిఘా చర్యలను ఆరా తీశారు.

మహిళ పైన వేధింపులు, మహిళ మిస్సింగ్ సంబంధిత కేసులలో జాప్యం లేకుండా తక్షణమే స్పందించి ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంలో వారితో వ్యవహరించాలన్నారు.

నైట్ బీట్స్, పెట్రోలింగ్ చేయు అధికారులు మరియు సిబ్బంది ఎటువంటి స్పీడ్ డ్రైవింగ్ లేకుండా విధులు నిర్వహించాలని తెలిపారు.

పోక్సో కేసులు పైన ఆరా తీశారు, నగరంలో క్రైమ్ రేటు తగ్గు ముఖం పట్టేలా రాత్రి పూట నిఘా మరింత పటిష్టం చేయాలని

(మిగతా 2లో)

ఓటర్ల జాబితా సర్వేను తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాథన్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ పట్టణంలో 220, 221, 223, 248 పోలింగ్ కేంద్రాల పరిధిలో త్రినగర్ , బాలాజీ నగర్ , నెహ్రూ బజార్ , వైతన్య నగర్ లలో జరుగుతున్న ఓటర్ల జాబితా సర్వేను జాయింట్ కలెక్టర్ కె యస్ విశ్వనాథన్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. జిల్లా వ్యాప్తంగా జూలై 21 నుండి ఆగస్టు 21 వరకు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల జాబితాపై ప్రభుత్వం నుంచి ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని బూత్ లెవల్ అధికారుల ద్వారా చేపట్టినట్లు తెలిపారు. బూత్ లెవల్ అధికారులకు పలు సూచనలు చేశారు. నిర్దిష్ట కాలపరిమితిలో సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పూర్తిగా సమాచారం సేకరించిన వివరాలను రిజిస్ట్రేషన్ ద్వారా బుక్లో నమోదు చేసుకోవాలి, అదే సమయంలో అన్ లైన్ లోకూడా ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఓటరు జాబితాలో వివరాలు ఉండేలా చూడాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ హుస్సేన్ సాహెబ్, ఈఆర్వాలు , ఏఈఆర్వాలు, బి ఎల్ వోలు పాల్గొన్నారు.

ప్రపంచ వ్యవస్థల కంటే మన వాతావరణ వ్యవస్థ అత్యుత్తమం: కిరణ్ రిజిజు

ప్రపంచవ్యవస్థంగా ఉన్న అన్ని వ్యవస్థల కంటే భారతదేశ వాతావరణ అంచనా వ్యవస్థలు మెరుగ్గా ఉన్నాయని, గత కొన్నేళ్లుగా వాటి ఫలితాలు కచ్చితంగా ఉన్నాయని కేంద్ర భూవిజ్ఞాన శాఖ మంత్రి కిరణ్ రిజిజు బుధవారం అన్నారు. రిజిజు ఢిల్లీలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... వాతావరణ మార్పుల దృష్ట్యా భారత వాతావరణ శాఖ పాత్ర కీలకంగా మారిందన్నారు.

గత కొన్ని సంవత్సరాలలో మన వాతావరణ అంచనా వ్యవస్థలు, ఫలితాలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని వ్యవస్థల కంటే మెరుగ్గా ఉన్నాయని కేంద్రమంత్రి అన్నారు. భారత వాతావరణ శాఖ హెచ్చరికలను పాటించడం ద్వారా తీవ్రతను తగ్గించే అవకాశం ఉంటుందన్నారు.

వాతావరణంలో మార్పులను కచ్చితంగా అంచనా వేయడంలో కీలక పాత్ర పోషించే డాప్లర్ రాడర్ల సంఖ్యను దాదాపు రెట్టింపు చేస్తామని కేంద్రమంత్రి చెప్పారు. ప్రస్తుతం 35గా ఉన్న సంఖ్యను వచ్చే మూడేళ్లలో 68కి పెంచనున్నట్లు తెలిపారు. 2014 నుండి ఐఎండీ అద్భుతంగా పని చేస్తోందన్న ఆయన బిపర్ జోయ్ వంటి తుపానులను కచ్చితంగా ట్రాక్ చేసిందంటూ ప్రశంసించారు.

మెట్రో పిల్లర్ పడి తల్లి, బిడ్డ మృతి.. రూ.10 కోట్ల పరిహారం కోరుతూ డిమాండ్.. ప్రభుత్వానికి హైకోర్టు అత్యవసర నోటీసు

నిర్మాణంలో ఉన్న మెట్రోపిల్లర్ పడి భార్య,బిడ్డను కోల్పోయిన ఓ వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్పై కర్ణాటక హైకోర్టు మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం, బెంగళూరు మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ (బీఎంఆర్సీఎల్) తదితరులకు నోటీసులు జారీ చేసింది. ఈ ఏడాది ప్రారంభంలో బెంగళూరులో పిల్లర్ కూలిన సంఘటనపై బాధితుడికి పరిహారం కోరింది. బిఎమ్ఆర్సిఎల్ అధికారుల నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని పేర్కొంటూ రూ.10 కోట్ల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ పిటిషనర్ లోహితకుమార్ వి సులాఖే రిట్ పిటిషన్ దాఖలు చేశారు.జనవరి 10, 2023 న నాగవర సమీపంలో నిర్మాణంలో ఉన్న మెట్రో పిల్లర్ పడిపోవడంతో బైక్పై ప్రయాణిస్తున్న పిటిషనర్ భార్య తేజస్విని ఎల్ సులాఖే (26), అతని రెండున్నరేళ్ల కుమారుడు విహాన్ మరణించారు. ఘటనకు సంబంధించి మృతురాలి భర్త వేసిన పిటిషన్పై హైకోర్టు.. రాష్ట్ర ప్రభుత్వానికి, బీఎంఆర్సీఎల్కు అత్యవసర నోటీసులు జారీ చేసింది.

కొంత కాలంగా పిటిషనర్ తరపున న్యాయవాది ఎం.ఎఫ్. హుస్సేన్ వాదనలను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, బీఎంఆర్సీఎల్ మేనేజింగ్ డైరెక్టర్, బెంగళూరు జిల్లా కలెక్టర్, మెట్రో వర్క్స్ కాంట్రాక్టర్ కంపెనీ బెంచ్ విన్నారు. తేజస్విని కుటుంబం ఇటీవల అప్పు చేసి ఫ్లాట్సు కొనుగోలు చేసిందని, బాధిత కుటుంబానికి రూ.10 కోట్ల పరిహారం ఇవ్వాలని పిటిషన్లో పేర్కొన్నారు.తమ అభ్యంతరాలను దాఖలు చేయాలని ప్రతివాదులకు నోటీసులు జారీ చేసిన తర్వాత, ఈ పిటిషన్ను విచారించిన జస్టిస్ కృష్ణ ఎస్.దీక్షిత్ ధర్మాసనం అత్యవసర నోటీసు జారీ చేసింది. నాగార్జున కన్స్ట్రక్షన్ మేనేజింగ్ డైరెక్టర్ సహా పిటిషన్లోని ఎనిమిది మంది ప్రతివాదులకు అత్యవసర నోటీసులు జారీ చేసింది విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది

మౌలిక, ఆధునిక పరిజ్ఞానంపై అవగాహన ఒప్పందం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ, యుఎస్ఏ లోని ఇండియానా రాష్ట్రం లో గల కార్మెల్ నగరం లో మౌలిక సదుపాయాలు ఆధునిక పరిజ్ఞానంపై ముందుకు వెళ్ళడానికి పరస్పర అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందని మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. బుధవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో జూమ్ యాప్ ద్వారా నగర మేయర్ జివిఎంసి కమిషనర్ సీ ఎం సాయికాంత్ వర్మ చాంబర్లో వర్చువల్ సమావేశము కాగా యూఎస్ఏ ఇండియానా రాష్ట్రం లోని కార్మెల్ నగరం మేయర్ జేమ్స్ బ్రెయినార్డ్ తో పాల్గొన్న అవగాహన ఒప్పందం కింద సంతకం చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విశాఖ నగరం, కార్మెల్ నగరాల మధ్య విజ్ఞానము సాంస్కృతిక విలువలు, సామాజిక-ఆర్థిక అభివృద్ధి అందించేందుకు ఒకరి నుండి ఒకరు సాంప్రదాయాలు నేర్చుకునే విధంగా అవగాహన ఒప్పందం చేయడం జరిగిందన్నారు. ఈ ఒప్పందం ద్వారా విశాఖ నగరాన్ని ఆదర్శవంత నగరంగా తీర్చిదిద్దేందుకు దోహదపడుతుందని మేయర్ తెలిపారు. అనంతరం జివిఎంసి కమిషనర్ మాట్లాడుతూ ఈ ఒప్పందంపై సంతకం చేయడంతో రెండు నగరాల్లో చరిత్రలో కొత్త అధ్యయనం ప్రారంభమవుతుందని కార్మెల్ నగరంలో ఉన్న మౌలిక సదుపాయాలు ఆధునిక పరిజ్ఞానం ఇతర నగరాలలో అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. తదుపరి కార్మెల్ నగర మేయర్ శ్రీ జేమ్స్ బ్రెయినార్డ్ ఆయన యొక్క భారతదేశ పర్యటన అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో యుఎస్ఇఐ మేనేజర్ శ్రీనివాస్ రాజమణి, ప్రవాస భారతీయులు రాజు చింతల, పవన్ వర్మ ఇండియా-యుఎస్ఏ కౌన్సిల్ తరపున పాల్గొన్నారు.

భారీవర్షాలపై అప్రమత్తం / పర్యవేక్షణకు కంట్రోల్ రూంల ఏర్పాటు

విజయనగరం: జిల్లాలో గత రెండు మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న దృష్ట్యా యంత్రాంగాన్ని అప్రమత్తం చేసినట్టు జిల్లా కలెక్టర్ శ్రీమతి నాగలక్ష్మి ఎన్ తెలిపారు. వర్షాల కారణంగా ఏదైనా ప్రమాదాలు సంభవించినా, అత్యవసర సహాయం అందించాల్సి వచ్చినా సహాయ చర్యలు చేపట్టేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయం, మండల కేంద్రాల్లో కంట్రోల్ రూంలు ఏర్పాటు చేశామన్నారు. వర్షాల వల్ల ఎవరికైనా సహాయం అవసరమైతే కలెక్టర్ కార్యాలయం లోని కంట్రోల్ రూం నెంబరు 08922-236947 కు ఫోన్ చేయవచ్చని తెలిపారు. వర్షాల కారణంగా చెరువులు గండిపడటం, రోడ్లు తెగిపోవడం వంటి ఘటనలపై సమాచారాన్ని కూడా కంట్రోల్ రూంకు తెలియజేయవచ్చని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని తహశిల్దార్ కార్యాలయాల్లోనూ కంట్రోల్రూంలు తెరిచామని తెలిపారు.

గురువారం 27-07-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయనం వర్షరుతువు
అధిక శ్రావణ మాసం

తిథి : శు. నవమి ఉ. 10.04
నక్షత్రం : విశాఖ రా. 09.23
వర్జ్యం : రా. 01.22 ల 02.56

మోదీ, యోగి ఆధార్ కార్డుల్నే వాడేశాడు

కొందరు అందుబాటులో ఉన్న టెక్నాలజిని అందిపుచ్చుకుని, తమలోని ప్రతిభకు పదును పెట్టి.. తద్వారా లక్షలు గడిస్తున్నారు. మరోవైపు మరికొందరు ఇదే టెక్నాలజిని దుర్వినియోగం చేస్తూ మోసాలకు పాల్పడుతున్నారు. కొందరైతే ఉన్నత విద్యావంతులు, అధికారులను సైతం బురిడీ కొట్టిస్తుంటారు. ఇటీవల ఇలాంటి ఘటనలకు సంబంధించిన వార్తలు తరచూ చూస్తూనే ఉన్నాం. అయితే తాజాగా ఓ వ్యక్తి నిర్వాకం చూసి పోలీసు అధికారులే ఖంగుతిన్నారు. ఈ యువకుడు ఏకంగా ప్రధాని నరేంద్ర మోదీ, ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఆధార్ కార్డులనే వాడేశాడు. చివరకు వాటిని మార్చాలని కూడా ప్రయత్నించాడు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే..

సోషల్ మీడియాలో ఓ వ్యక్తికి సంబంధించిన వార్త తెగ వైరల్ అవుతోంది. బీహార్ ముజఫర్పూర్లోని సదతీపూర్ గ్రామానికి చెందిన అర్బజ్ దూబే అలియాస్ మదన్ కుమార్ అనే యువకుడు.. సాదతీపూర్లో ఉంటూ ఓ కళాశాలలో గ్రాడ్యుయేషన్ చదువుతున్నాడు. పేద కుటుంబానికి చెందిన ఇతడికి.. టెక్నాలజీలో మాత్రం ఎంతో అవగాహన ఉంది. అయితే ఈ ప్రతిభను మంచి పనులకు ఉపయోగించాల్సిన అతను.. అందుకు విరుద్ధంగా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డాడు. అది కూడా ఏకంగా ప్రధాని మోదీ, సీఎం యోగి ఆదిత్యనాథ్ ఆధార్ కార్డులనే టార్గెట్ చేశాడు. చివరకు వారి ఆధార్ కార్డులను ట్యాంపరింగ్ చేశాడు.

అనంతరం వాటిని పలు కార్యకలాపాలకు వినియోగించాడు. అంతటితో ఆగకుండా ఇటీవల ఆధార్ కార్డు పోర్టల్ ద్వారా మోదీ, యోగి డేటాను ట్యాంపర్ చేయడానికి కూడా ప్రయత్నించాడు. వారిద్దరి పుట్టిన తేదీలతో సహా.. ఇతర డేటాను తారుమారు చేసే ప్రయత్నం చేయబోయాడు. అహ్మదాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు దీనిపై దర్యాప్తు చేపట్టారు. చివరకు ఐపీ అడ్రస్ ద్వారా నిందితుడిని వివరాలను సేకరించారు. బుధవారం పోలీసుల బృందం ముజఫర్పూర్కు చేరుకుని, అహియాపూర్, కాంతి పోలీసుల సహకారంతో బృందాలుగా దాడులు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద నుంచి మొబైల్ ఫోన్ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై వివిధ సెక్షన్ల కేసులు నమోదు చేశారు. ప్రస్తుతం అతడిని స్టేషన్కు తరలించి విచారిస్తున్నారు. కాగా, ప్రస్తుతం ఈ ఘటనకు సంబంధించిన వార్త సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.

(మొదటి పేజీ తరువాయిలు)

తూర్పుకాపులకు ఓబీసీపై జీవీఎల్ ప్రశ్న

కులాల ప్రతినిధులతో బహిరంగ విచారణలు నిర్వహించి నుండి అభిప్రాయాలు మరియు సిఫార్సులను కోరడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సందర్శించాలని తాను అభ్యర్థించినట్లు తెలిపారు.

తూర్పుకాపులు,శిష్టకరణాలు, కళింగ నైష్కులు,సాండీలను కేంద్ర ఒబిసిల జాబితాలో చేర్చే ప్రక్రియను వేగవంతం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని జీవీఎల్ కోరారు.

మరియు ఎన్సిబిసి చైర్మన్ హన్సరాజ్ అహిర్ ఆగస్టు 15 లేదీన ఆంధ్రప్రదేశ్లో పర్యటించేందుకు అంగీకరించారని, ఈ కులాలను ఒబిసిల సెంట్రల్ లిస్ట్లో చేర్చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటారని తెలియజేయడానికి తాను సంతోషిస్తున్నాను అని ఎంపి జివిఎల్ నరసింహారావు తెలియచేసారు.

ఆయన మాట్లాడాలంటే అవిశ్వాసమే మార్గమా ?

అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాయి. 12 గంటల పాటు సుదీర్ఘంగా సాగిన చర్చ తర్వాత నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డియే ప్రభుత్వం లోక్సభలో అవిశ్వాస తీర్మానాన్ని 199 ఓట్ల తేడాతో నెగ్గింది. 126 మంది సభ్యులు తీర్మానానికి మద్దతు ఇవ్వగా, 325 మంది ఎంపీలు తిరస్కరించారు. అయితే, 2023లో ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెడితాయని ప్రధాని మోదీ అప్పుడే జోస్యం చెప్పారు. 2024 ఎన్నికలకు ముందు 2023లో అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టండి.. అంటూ ప్రతిపక్షాలకు సవాలు చేశారు. 2024 ఎన్నికలకు ముందు మరోసారి అవిశ్వాస తీర్మానం తీసుకురావాలని కోరుతున్నా.. అప్పుడు కూడా ఇలాగే జరుగుతుంది.. ఎవరు ఎక్కడుంటారో తెలుస్తుంది.. అంటూ ప్రసంగాన్ని ముగించారు ప్రధాని మోదీ. 2024లో అవిశ్వాస తీర్మానంతో మళ్లీ వస్తారు.. అంటూనే ప్రతిపక్షాలపై ప్రధాని నరేంద్రమోదీ ఫైర్ అయ్యారు. రాఫెల్ ఒప్పందంపై మోదీ ప్రభుత్వం అబద్ధాలు చెబుతూ దేశాన్ని 'తప్పుదోవ పట్టిస్తున్నారని' అంటూ రాహుల్ గాంధీపై ఫైర్ అయ్యారు. రాఫెల్ ఒప్పందం పూర్తిగా పారదర్శకంగా జరిగిందని ప్రధాని పేర్కొన్నారు. 2024లో కూడా అవిశ్వాస తీర్మానంతో మళ్లీ వస్తారు.. అప్పుడు కూడా మీ ఆటలు కొనసాగవంటూ ఎద్దేవా చేశారు. దేశంలోని ఓటర్లు మాత్రమే భవితవ్యాన్ని నిర్ణయించగలరు.. ఎందుకు తొందరపాటు? అంటూ ప్రధాని అప్పట్లోనే పేర్కొన్నారు. ప్రస్తుతం పీఎం మోదీ మాట్లాడిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. లోకసభలో మొత్తం సభ్యులు 545.. ప్రస్తుతం లోకసభలో ఎన్డియే కూటమికి 332 మంది సభ్యుల మద్దతుంది. ఇండియా కూటమికి 140 మంది సభ్యులున్నారు. మరో 60 మందికిపైగా ఏ కూటమిలోనూ లేరు. ఖాళీగా 6 స్థానాలు ఉన్నాయి. అయితే, అవిశ్వాస తీర్మానానికి అనుమతి ఇవ్వాలా? వద్దా? అనే విషయాన్ని నిర్ణయించే అధికారం స్పీకర్కు మాత్రమే ఉంటుంది. స్పీకర్ అనుమతినిస్తే, పది రోజుల్లోగా.. నిర్ణయించిన తేదీల్లో చర్చ జరిగిన తర్వతా ఓటింగ్ జరుగుతుంది.

లంకెలపాలెం వద్ద రైల్వే అండర్ పాస్కై ఎంపీ విజ్ఞప్తి

మంజూరు చేశారని, రైల్వే మంత్రిత్వ శాఖ, మంత్రి త్వరిత గతిన నిధులు మంజూరు చేసి నిర్మాణాలను పూర్తి చేసి,ఈ ప్రాంత వాసుల చిరకాల స్వప్నం సాకారం అయ్యే విధంగా సహకారం అందించాలని కోరారు

కామన్ వర్శిటీ ఎంట్రన్స్పై విజయసాయి అనుమానాలు

ఆన్సర్ కీలపై అభ్యర్థుల నుండివచ్చిన చాలంజ్లను పరిగణలోకి తీసుకొని సంబంధిత సబ్జెక్టు నిపుణులచే వాటిని పరిష్కరించి ఫైనల్ ఆన్సర్ కీలను పబ్లిష్గం తయారు చేయడం జరుగుతుందని మంత్రి చెప్పారు. ప్రాథమిక పరీక్షా ప్రక్రియకుసంబంధించి ఆన్సర్ కీలను ఛాలంజ్ చేసిన అభ్యర్థుల రెస్పాన్సలన్నీ తాత్కాలిక ఆన్సర్ కీలతో సహా అధికారిక వెబ్సైట్లో అప్లోడ్ అవుతాయి. తర్వుడు జవాబులపై అభ్యర్థులు చేసినఛాలంజ్లను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నియమించిన సబ్జెక్టు నిపుణులు పరిష్కరించిన అనంతరం రూపొందించినఫైనల్ ఆన్సర్ కీ ఆధారంగా మాత్రమే ఫలితాల విడుదల జరుగుతుందని మంత్రి తెలిపారు.

సమాచార బులిటెన్లో ముందస్తుగా ప్రకటించిన విధంగాను అలాగే అధికారిక వెబ్సైట్లో ప్రకటించిన పబ్లిక్ నోటీస్ ప్రకారం అభ్యర్థులు ప్రాసెసింగ్ చార్జీల కింద ఒక్కో ప్రశ్నకు 200 రూపాయలు నాన్-రిఫండబుల్ రుసుం చెల్లించి తాత్కాలిక ఆన్సర్కిని చాలంజ్ చేసే అవకాశం కల్పించినట్లు మంత్రి తెలిపారు. చాలంజ్ చేసిన ఆన్సర్ కీలు సంబంధిత సబ్జెక్టు నిపుణులు పరిష్కరించే క్రమంలో అయ్యే ఖర్చును భరించేందుకే ప్రాసెసింగ్ ఫీజును అభ్యర్థుల నుంచి వసూలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

నూతన విద్యా విధానం ఎంతో ప్రయోజనకరం : గిరిజన వర్శిటీ వీసీ కట్టమణి

నూతన క్యాంపస్సు మారుతున్నట్లు చెప్పారు రెండు సెంటర్ ఆఫ్ ఎక్సెల్స్ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని ఒకటి సిరి ధాన్యాలకు సంబంధించి మరొకటి గిరిజన ప్రాంతాలలో వెలుగు చూస్తున్న సికిల్ సెల్ ఎనీమియా, తలసేమియా వ్యాధులకు సంబంధించినవి ఉంటాయని చెప్పారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య వి కృష్ణ మోహన్ మాట్లాడుతూ నూతన విద్యా విధానాన్ని యధాతథంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం అమలు చేస్తున్న విధానం వివరించారు కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానాన్ని ప్రకటించిన వెంటనే ఆంధ్ర విశ్వవిద్యాలయం దీనిని శతశాతం కార్య రూపంలో చూపే స్టార్ట్ అప్ ఇంకుబేషన్ ఎకో సిస్టంను అభివృద్ధి చేసిన విధానం యువతను అవిష్కర్తలుగా తీర్చిదిద్దుతున్న విధానాలను వివరించారు అదేవిధంగా ఇంజనీరింగ్ లో అన్ని కోర్సులలో ఐటీ సంబంధిత సబ్జెక్టులను మిళితం చేసిన విధానం ఉపాధి అవకాశాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్న పరిస్థితులను వివరించారు శ్రీకాకుళం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య నిమ్మ వెంకట్రావు మాట్లాడుతూ తమ విశ్వవిద్యాలయంలో వివిధ పరిశ్రమల సహకారంతో నిర్వహిస్తున్న కోర్సులు నూతన విద్యా విధానం విద్యార్థులకు ఉపయుక్తంగా నిలుస్తున్న అంశాలను వివరించారు నేడు విద్యారంగంలోకి బాలికల సంఖ్య గణనీయంగా పెరుగుతోందని ఇది శుభ పరి నామమని చెప్పారు ఈ కార్యక్రమంలో జేఎన్టీయూ గురజాడ విజయనగరం ఉపకులపతి ఆచార్య బి వెంకటసుబ్బయ్య, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం ఎనర్జీ డైరెక్టర్ డాక్టర్ శాలివాహన్, ఐబిఎం విశాఖపట్నం ప్రతినిధి ఆచార్య షమీమ్ జావేద్ తదితరులు పాల్గొని ప్రసంగించారు

ఆ విషయంలో ఆయనదే తుది నిర్ణయం

ఆతర్వాత అనూహ్యంగా రాజ్యసభకు కూడా ఆయన్ని పంపారు. బోస్ రాజకీయ జీవితంలో ఇది పెద్దస్థానం. ఇదే సమయంలో సీఎం జగన్ తనను నమ్ముకున్న వేణుగోపాలకృష్ణను ముందుకు తీసుకెళ్లే ప్రయత్నంచేస్తున్నారు. వైయస్సార్గారు ఉన్నప్పుడు జడ్పీ చైర్మన్గా వేణు పనిచేశారు. ఆతర్వాత జగన్ వెంట నడిచారు. 2014 ఎన్నికల్లో కాకినాడ రూరల్నుంచి పోటీచేసి ఓడిపోయారు. తర్వాత 2019లో రామచంద్రాపురం టెక్కెట్ను వైసీపీ వేణుకు ఇచ్చింది. వేణుకూడా బలమైన బీసీ సామాజిక వర్గం శెట్టిబలిజకు చెందినవారే. బోస్కూడా ఇదే కులానికి చెందినవారు. బోస్ రాజ్యసభకు వెళ్లిన తర్వాత ఆ పదవిని మంత్రి పదవిని వేణుకు ఇవ్వారు సీఎం. మంత్రివర్గం మొత్తాన్ని మార్చివా కొనసాగించిన కొద్దిమందిలో వేణు ఒకరు. తనకు సమాంతరంగా వేణు ఎదగడంతో బోస్ వర్గానికి రాజకీయంగా ఇబ్బందిగా తయారయ్యింది. మరోవైపు తన కుమారుడు రాజకీయ జీవితంపై కూడా ఇది ప్రభావం చూపుతుందని బోస్ కొన్నిరోజులుగా స్వరం మార్చుకుంటూ వస్తున్నారు.

2019 ఎన్నికల తర్వాత రామచంద్రాపురంలో మరొక పరిణామం ఏంటంటే అప్పట్లో టీడీపీ అభ్యర్థిగా పోటీచేసిన కాపు సామాజిక వర్గానికి చెందిన బలమైన వ్యక్తి తోట త్రిమూర్తులు వైసీపీలో చేరారు. ఆయన్నికూడా సీఎం బాగానే బలపరుస్తున్నారు. వెంటనే ఎమ్మెల్సీకూడా ఇచ్చారు. అంతేకాదు పక్కనే ఉన్న మండపేట నియోజకవర్గాన్ని ఆయనకు అప్పగించారు. గడపగడపకూ సహా అనేక కార్యక్రమాల్లో త్రిమూర్తులు జోరుగా తిరుగుతున్నారు. త్రిమూర్తులను రామచంద్రాపురం నుంచి మండపేటకు పండదం, వేణుకు మళ్లీ టెక్కెట్ క్లియర్ చేయడంలో భాగమేనని బోస్ వర్గం ఆదినుంచి అనుమానంలో ఉంది. టెక్కెట్ వేణుకే అని స్వయంగా సీఎం చెప్పారంటూ వైసీపీ అధిష్టానం కూడా స్పష్టంచేయడంతో పిల్లబోస్ అగ్గిమీద గుగ్గిలం అయ్యారు

పలు నేరాల నియంత్రణపై నగర కమిషనర్ సమీక్ష

తెలిపారు.

VMS (విజిటర్స్ మానిటరింగ్ సిస్టమ్) ను పూర్తిగా లా & ఆర్డర్ మరియు క్రైమ్ సిబ్బంది అందరూ వినియోగిస్తూ నిందితులను మరింత వేగముగా గుర్తించాలని తెలిపారు.

SEB టీంలుగా ఏర్పడి నగరంలో వున్న విద్యాసంస్థలు వద్ద నిషా ఉండేలా మరియు ప్రముఖ ప్రాంతాల్లో డ్రగ్స్ వలన కలిగే దుష్పరిణామాలపై బ్యానర్స్ ఏర్పాటు చేయాలి అని తెలిపారు.

బెట్టింగ్ మరియు గ్యాంబ్లింగ్ వంటి కార్యకలాపాలు నగరంలో ఎక్కడ జరగకుండా నిరోధించాలని సూచించారు.

సైబర్ క్రైమ్ పై మరింత బలోపేతం చేసే చర్యలపై చర్చించారు, పలు కొత్త సాఫ్ట్ వేర్ లను తీసుకొని వినియోగించాలని సూచించారు.

లోక్ అధాలత్ నుంచి గతంలో కంటే మరిన్ని ఎక్కువ కేసులు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

నగరంలో పోలీస్ స్టేషన్లో పెండింగ్లో ఉన్న కేసులు యొక్క వివరాలు, కేసు పెండింగ్ ఉండడానికి గల కారణాలు తెలుసుకొని సదరు పెండింగ్లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించవలసిందిగా ఆదేశించారు, క్రైమ్ మరియు ట్రాఫిక్ విభాగాల పనితీరు సమీక్షించారు,కోర్టు తీర్పు వెలువరించిన కేసుల వివరాలు తెలుసుకున్నారు.

వచ్చే నెల నిర్వహించబోవు రివ్యూ మీటింగ్ నందు ప్రతి పోలీస్ స్టేషన్ గత నెల కంటే మెరుగ్గా, క్రైమ్ తగ్గు ముఖం పట్టే విధముగా పోలీసింగ్ ఉండాలని తెలిపారు.

విశాఖ సమాచారమ్

గురువారం 27-07-2023

చేతులు కాలాక.....

చేతులు కాలాక బాధ భరించలేక ఆకులు పట్టుకున్నట్లుగా ఉంది ప్రభుత్వ విద్యాశాఖాధికారుల తీరు. మొదటి నుండి క్రమశిక్షణ లేకుండా, ఉపాధ్యాయులకు తగిన శిక్షణ, ప్రభుత్వ విద్యా విధానం పట్ల అవగాహన, భయభక్తులు నేర్పించకుండా ఇప్పుడు వారు సరిగ్గా పనిచేయడం లేదని విద్యార్థుల ఇళ్లకు వెళ్లి, వారు చదువుతున్న తీరును పరిశీలించడం విమర్శలకు దారితీస్తోంది. ఇటీవల కాలంలో విద్యాశాఖ ఉన్నతాధికారి ప్రవీణ్ ప్రకాష్, వారికి ముందు వాడ్రేవు చినవీరభద్రుడు ఉపాధ్యాయుల పట్ల క్రమశిక్షణా చర్యలు తీసుకునివారి ఆగ్రహానికి గురి అయ్యారు. ప్రభుత్వ విద్యావిధానం తల్లిదండ్రులకు అర్థంకాక, పాఠశాలలలో బోధనలో నాణ్యతా లోపం కారణంగా ప్రైవేటు పాఠశాలలు లెక్కకు మిక్కిలిగా పుట్టుకు వస్తుండే విద్యాశాఖ వాటికే అనుమతులు ఇస్తూ, ఇవ్వలేని వాటిని ఓరకంట చూస్తూ కాలం గడిపిస్తోంది.

సుమారు 30 ఏళ్లక్రితం వరకు ప్రభుత్వ విద్యాసంస్థలలో బోధన ఎంతో పటిష్టంగా ఉండేది. అధ్యాపకులు పూర్తి బాధ్యత తీసుకొని ప్రత్యేక శ్రద్ధతో విద్యార్థులను చదివించేవారు. క్రమక్రమంగా అధ్యాపకుల పనితీరును ఉన్నతాధికారులు, స్థానిక అధికారులు, విద్యాకమిటీల సభ్యులు విద్యార్థుల ఎదుటే బహిరంగంగా విమర్శిస్తూ వారిని చులకన చేస్తున్నారు. పాఠ్యాంశాలను విద్యార్థులకు ఆసక్తికరంగా బోధించాలనే ఉద్దేశ్యం, తపన అధ్యాపకులలో క్రమక్రమంగా కనుమరుగవుతుంటే, సినిమాలు, టీవీలు, సోషల్ మీడియా ప్రభావంతో విద్యావిధానంపై హాస్యోక్తులు, కుయుక్తులు, అవమానాలు ప్రచారం చేయడం ప్రారంభమైంది. అధ్యాపకులను హాస్యగాళ్లుగా చిత్రీకరించడంతోబాటు సహనం కోల్పోయిన అధ్యాపకులు విద్యార్థులను దండిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే రోజులు వచ్చాయి.

భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ అబ్దుల్ కలాం ఒకానొక సభలో చదువుకోవడానికి రిజర్వేషన్లు కల్పించవచ్చుగాని బోధకులకు కల్పిస్తే బోధనలో నాణ్యత లోపిస్తుందని బహిరంగంగా ప్రకటించారు. కానీ వివిధ మార్గాలలో యువతరం అధ్యాపక వృత్తిలోకి ప్రవేశించి తమ యొక్క బోధనా పటిమను పెంచుకోవడానికి బదులు అహంభావాన్ని పెంచుకొని, చట్టాన్ని ఉల్లంఘిస్తూ పసిపిల్లలను దారుణాతి దారుణంగా హింసిస్తూ అటువంటి హింసలను వీడియోల ద్వారా ఇతరులు బయట ప్రపంచానికి తెలియజేస్తుంటే ప్రభుత్వ విద్యావిధానం ఎంత అవమానాలపాలవుతోందో గ్రహించవచ్చు.

ఉపాధ్యాయులకు అత్యధికంగా వేతనాలు లభిస్తున్నాయి. కొండకోనల్లో గల మారుమూల గ్రామాలలో కూడా ప్రభుత్వం పాఠశాలలు తెరిచి అక్కడ విద్యాబోధనకు అవకాశం కల్పించింది. అయితే ఆయా గ్రామాలకు సరైన రోడ్డు సదుపాయం లేని కారణంగా చాలామంది అధ్యాపకులు ప్రతీరోజు పాఠశాలకు వెళ్లకుండా స్థానికంగా ఉండే కొద్దో గొప్పో చదువుకున్న యువకులను కాపలా ఉంచి పాఠశాలను నడిపించడం బాధాకరమైన విషయం. ఏకోపాధ్యాయ పాఠశాలల్లో ఈ దుస్థితి ఇంకా కొనసాగుతూనే ఉంది. సదరు అధ్యాపకులు తమ పాఠశాల ఉండే గ్రామానికి సమీపంలో గల పట్టణంలో నివసిస్తూ అక్కడ ట్యూషన్ సెంటర్లు ప్రారంభించుకొని అదనంగా సంపాదిస్తూ ఉద్యోగానికి ద్రోహం చేస్తున్నారు. అంతేకాక పాఠశాలకు వెళ్లినప్పుడైనా అక్కడి విద్యార్థులను క్షుణ్ణంగా పాఠాలు చెప్పి, చదివించి ప్రయోజకులను చేయడం లేదు. నిరక్షరాస్యత కారణంగా ఆయా విద్యార్థుల తల్లిదండ్రులు ఈ సమస్యను పట్టించుకోవడం లేదు. కీలకమైన బాధ్యతలు నిర్వహించే టీచర్లు, అధికారులు సక్రమంగా పనిచేయకపోతే సమాజం ఎంతో నష్టపోతుంది. ఈ విషయాలు తెలుసుకున్న ప్రవీణ్ప్రకాష్ వంటి బాధ్యతగల అధికారులు వివిధ గ్రామాలకు వెళ్లి విద్యార్థుల ఇళ్లను సందర్శించి వారి అనుభవాలను, అభిప్రాయాలను, సమస్యలను తెలుసుకోవడమే కాకుండా వారు నేర్చుకుంటున్న విద్య నాణ్యతను కూడా పరిశీలించడం అభినందనీయం. ఇదే పనిని మండల, జిల్లా, విద్యాశాఖాధికారులు కూడా పాటిస్తే పాఠశాలలు సక్రమంగా నడుస్తాయి. విద్యార్థుల మేధావులుగా తీర్చిదిద్దబడితేనే దేశం ప్రగతిబాటలో పయనిస్తుంది. విద్యార్థులకు ఆలోచన, వివేచన, విద్యపై ఆసక్తి, కౌశలత్వాన్ని పెంపొందించుకునే అవకాశాలు నేర్పించవలసిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంది. అలాచేయని అధ్యాపకులంతా తమ వృత్తికి, దేశానికి ద్రోహం చేసినట్లే అవుతుంది. వీరికి ఎటువంటి శిక్ష విధించినా తప్పులేదు.

టెండర్ మాస్టర్ రైట్స్

ఆన్లైన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నడుపబడుతున్నది

www.tendermasterrights.com సమగ్ర టెండర్ సమాచారం కొరకు సందర్శించండి

టెండర్ నెం. 30235531A, తేదీ: 18.07.2023

పని పేరు: ఇంటీరియర్ రోల్డ్‌లు సప్లయి చేయుట.

పరిమాణం: 400 పింట్లు (ఒ.పి.సి. 1 లయిటు కొరకు), 392 పింట్లు (లయిటు ఒ.పి.సి. 2 కొరకు), 398 పింట్లు (లయిటు ఒ.పి.సి. 3 కొరకు) 780 పింట్లు (లయిటు ఒ.పి.సి. 4 కొరకు), 242 పింట్లు (లయిటు ఒ.పి.సి. 5 కొరకు), 155 పింట్లు (లయిటు ఒ.పి.సి. 6 కొరకు) & 116 పింట్లు (లయిటు ఒ.పి.సి. 7 కొరకు).

మాదాపు: మెటీరియల్స్‌ను 45 రోజులలోగా సప్లయి చేయుట. TPI ఫిట్స్, ట్యాగ్స్ తప్పనిసరి

టెండరు తెరచు తేదీ మరియు సమయం: 21.08.2023 నా 1500 గంటలకు

పూర్తి సమాచారం లభించు వెబ్‌సైట్: http://www.ireps.gov.in

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, మేనేజర్, వాల్తేరు

PR-387/O/23-24

వినియోగదారులకు విలువైన సూచన

ఏదైనా టెండర్ పత్రాలు కొనుగోలు చేసే ముందు సదరు టెండరు పిలిచిన అధికారి వద్ద వాటి చెల్లుబాటు గురించి తప్పనిసరిగా నిర్ధారించుకోగలరు. టెండరు పత్రాలు కొనుగోలు చేసి, టెండరు దాఖలు చేసిన తరువాత టెండరు రద్దు అయినట్లయితే, టెండరు పత్రాల కొనుగోలుకు చెల్లించిన మొత్తం తిరిగి చెల్లించబడదు అని గమనించగలరు.

ఈ-టెండరు నోటీస్ నెం. 410/ డీఎల్‌డబ్ల్యు/డబ్ల్యుజీ ఆర్ 24.07.2023

దగుల నంతకం చేసిన వారు దగుల తెరచిన పనుల కొరకు 16.08.2023 గం. 15:30 వరకు ఈ-టెండర్లు ఆహ్వానిస్తున్నాము.

1. టెండరు నెం: 2586 ఎస్‌ఎస్ డివిజన్/డిఎస్‌ఎస్ పని వివరణ : (ఎస్‌ఎస్టి- i) సికింద్రాబాద్ డివిజన్ ఎస్‌ఎస్ సెక్షన్‌లో 38.635 కి.మీల పొడవుగల ప్రస్తుత గల 52 కేజీ/72 అంచు 90 యుబిఎస్ ట్రాక్ ఆన్ ఎంఎస్ 5 స్పీడ్‌గల 1310/1540/1660 మందం గల కొత్త 60 కేజీ/ఆర్ 260 రైల్స్ (ఎలక్ట్రిఫైడ్‌లో) కొత్త ఎంఎస్ 6 స్పీడ్‌గల 1660 నం./కి.మీ. రకమమెంటో మరియు బ్యాలాస్ట్ కుషన్ 35 సీ.ఎంకు పెంచుట, బ్యాలాస్ట్‌గల డీప్ స్క్రీనింగ్ చేయుట ద్వారా కంప్లీట్ ట్రాక్ రెన్యువల్ చేయుట. (ఎస్‌టిఇ-i) సికింద్రాబాద్ డివిజన్ ఎస్‌ఎస్ సెక్షన్‌లో 0.825 కి.మీ.ల పొడవుగల ప్రస్తుత గల 52 కేజీ/90 యుబిఎస్ రైల్స్ ఆన్ ఎంఎస్ 6 స్పీడ్‌గల 1540/1660 మందం గల బాలిడ్ కొత్త 60 కేజీ/ ఆర్ 260 రైల్స్ (ఎలక్ట్రిఫైడ్‌తో కొత్త రైల్ రెన్యువల్ (ట్రయల్) చేయుట. (ఎస్‌టిఇ-ii) సికింద్రాబాద్ డివిజన్ ఎస్‌ఎస్ సెక్షన్‌లో 5.633 కి.మీ.ల పొడవుగల ప్రస్తుత గల 52 కేజీ/72 & 90 యుబిఎస్ రైల్స్ ఆన్ ఎంఎస్ 5 స్పీడ్‌గల 1310/1540/1660 మందం గల బాలిడ్ కొత్త 60 కేజీ/ ఆర్ 260 రైల్స్ (ఎలక్ట్రిఫైడ్‌తో కొత్త ఎంఎస్ 6 స్పీడ్‌గల 1660 నం./కి.మీ.తో బ్యాలాస్ట్ కుషన్ 35 సీ.ఎం.కు రకమమెంటో మరియు బ్యాలాస్ట్ కుషన్ డీప్ స్క్రీనింగ్ ద్వారా పెంచుట కంప్లీట్ ట్రాక్ రెన్యువల్ (ట్రయల్) చేయుట. (ఎస్‌టిఇ-iii) సికింద్రాబాద్ డివిజన్ ఎస్‌ఎస్ సెక్షన్‌లో 1.797 కి.మీ.ల పొడవుగల ప్రస్తుత గల 52 కేజీ/72 & 90 యుబిఎస్ రైల్స్ ఆన్ ఎంఎస్ 5 స్పీడ్‌గల 1310/1540/1660 మందం గల బాలిడ్ కొత్త 60 కేజీ/ ఆర్ 260 రైల్స్ (ఎలక్ట్రిఫైడ్‌తో కొత్త ఎంఎస్ 6 స్పీడ్‌గల 1660 నం./కి.మి.తో బ్యాలాస్ట్ కుషన్ 35 సీ.ఎం.కు రకమమెంటో మరియు బ్యాలాస్ట్ కుషన్ డీప్ స్క్రీనింగ్ ద్వారా పెంచుట కంప్లీట్ ట్రాక్ రెన్యువల్ (ట్రయల్) చేయుట. అంచనా విలువ: (రూ) 4399/- ఐడి సిక్యూరిటీ: (రూ) 369900/-

2. టెండరు నెం: 2587 ఎస్‌ఎస్ డివిజన్/డిఎస్‌ఎస్: పని వివరణ : ఎస్‌టిఇ-iii: గుంటూరు జి డబ్ల్ సెక్షన్ దగ్గుబాడు. ఎస్‌టిఇ-iv: గుంటూరు జి డబ్ల్ పైర్ మరియు సెకోవిక్షన్ పనులు. ఎస్‌టిఇ-v: గుంటూరు - బాపట్ కిస్తిపైన్ బ్రాంచ్ (400 మీటర్ల కిపైనుండి) బంగ్ సంవత్సరం కాలం పాటు నిర్వహణ. అంచనా విలువ: (రూ) 10908210/-, ఐడి సిక్యూరిటీ: (రూ) 204600/-

1. ఈ-రాడ్డు ఆన్‌లైన్ ద్వారా సమర్పించవలసిన చివరి తేదీ : 16-08-2023 గం. 15.30 వరకు పూర్తి వివరములు కొరకు మా వెబ్సైట్ www.ireps.gov.in సందర్శించగలరు.

2. పెండింగ్ తదుపరి సమాచారం/సవరణలు మా ఈ పోర్టల్ www.ireps.gov.in ద్వారా తెలియజేయబడును.

డివిజనల్ రైల్వే మేనేజర్ (పనులు), గుంటూరు

A1150

బహిరంగ ఈ-టెండరు నోటీసు నెం. 22/జి, డివిజన్/ఎస్‌ఎస్/22&23/2023/ఐటీ తేదీ: 24-07-2023

భారత రాష్ట్రపతి తరపున దగుల నంతకం చేసిన వారు దగుల తెరిచిన పనుల కొరకు తేదీ : 16.08.2023 గం. 14.00 వరకు ఈ-టెండర్లు ఆహ్వానించబడుతున్నవి.

1. ఈ-టెండరు నెం. 22_జిఎస్_ఎస్హు_23_ఐటీ పని పేరు : సికింద్రాబాద్ డివిజన్- జనరేషన్- (ఎస్‌టిఇ-i) సికింద్రాబాద్- వాడి సెక్షన్- పనితనంగల స్టేషన్ యార్డు అభివృద్ధి పై సికింద్రాబాద్ వైపు రైల్వే కి.మి. 175/39 నుండి 176/1 వరకు 2x9.50x5.5మం (ఇఎస్) లరేసిన బాక్స్‌తో "రోడ్డు అండర్‌బ్రిడ్జ్" (ఫోర్ లేన్) ప్రతిపాదన నిర్వహణము. (ఎస్‌టిఇ-ii) సికింద్రాబాద్- వాడి సెక్షన్- రాగి గుండ స్టేషన్ వద్ద జెమ్స్ ఫ్లీట్- సికింద్రాబాద్ స్టేషన్ వరుసు కి.మి. 192/31-33 వద్ద ప్రస్తుత గల ఆరోయాత్ నెం. 244. పాస్లో 1X11.99 ఎం (ఎఫ్‌కె)కు సంబంధించి ఎంబ రోడ్డు వైపు 2 నెలలకు 1X11.00 ఎం×5.50మం (ఇఎస్.ఇఎ) క్రియర్ హామీతో లరేసిన బాక్స్ పుషింగ్ విధానంలో (33.495మం(ఎస్‌కె) పాదచుట మరియు బ్యాక్స్-ఇన్-సిటు (7.605 (ఎస్‌కె) పాదచుట స్థిరమయి 15 రిత్యాలుగు. అంచనా. టెండరు విలువ: (రూ) 45,03,02,674/-, ధరావతుగ్ (రూ) 24,01,500/- పూర్తి చేయుట కాలము నెలలలో : 18 నెలలు నిర్వహణ కాలము నెలలలో : 36 నెలలు

2. ఈ-టెండరు నెం. 23_జిఎస్_ఎస్హు_23_ఐటీ పని పేరు : ఎస్‌ఇ డివిజన్/గుంతకల్ శక్తి యూనిట్:- జనమెట్టు-కెకెపేట సెక్షన్ - పెద్దపెండేలు- పెద్దపల్లి వద్ద కొత్తపల్లిపాస్ లైన్ కొరకు కాజీపేట- బల్లార్షా, మెయిన్‌లైన్ నుండి పెద్దపల్లి-జరీంగార్ లైన్ కొరకే ఏరి కొరకు ప్రతిపాదిత జత బ్రాడ్ గేజింగ్, పాయింట్లు అండ్ క్రాసింగ్‌లు అసెంబ్లింగ్ మరియు బిన్ పర్సన్, ఎస్‌కలేటు & టేబిలు వగైరాలు, సైడ్ బ్యాలాస్ట్ సరఫరా, రిడింగ్ మరియు రుంపింగ్, ప్రస్తుత గల ట్రాక్ పాయింట్లు & క్రాసింగ్ సమాయంగేలను తొలగించుట, పాత్వేస్‌లో లోడ్‌లో, స్థంతిలేగ్, బంతితెల (2) బర్లాయిలు, కనీస ప్రయాణికుల సౌకర్యాలతో నూతన స్టేషన్ భవనం నిర్వహణము మరియు బయట స్వల్పకాలిక పనులు. లింపచేగ. టెండరు విలువ: (రూ) 10,62,42,738/-, ధరావతు: (రూ) 6,81,200/- పూర్తి చేయుట కాలము నెలలలో : 12 నెలలు నిర్వహణ కాలము నెలలలో : 36 నెలలు

1. టెండరు దాఖలు ఈ-టెండరింగ్ విధానంలో మాత్రమే పాల్గొనవలెను. మాన్యువల్ టెండర్ పత్రాలు లభించవు.
2. టెండర్లు సంబంధిత రూపంలోనూ రూపొందిన ఆన్‌లైన్ ద్వారా మాత్రమే చేయవలసిందిగా కోరడమైనది.
3. ఎటువంటి కారణము చూపకుండా ఈ టెండరును రద్దు చేసుకొను అధికారము రైల్వే పాలనపరమగాలి యున్నది.
4. టెండర్లకే టెండరుదారులందరూ జనమెట్లమెట్ గుర్తింపు సంఖ్యను పొంది టెండరుతో బాటుగా సమర్పించవలసిందిగా మనవిచేయడమైనది.

డివిజనల్ చీఫ్ ఇంజినీర్/గేజ్ శక్తి/ సికింద్రాబాద్

బహిరంగ ఈ-టెండరు నోటీసు నెం. జి/కె, డబ్ల్యుసీ/05/2023-24 తేదీ. 24.07.2023

భారత రాష్ట్రపతి తరపున దగుల నంతకం చేసిన వారు దగుల తెరిచిన పనుల కొరకు ఆయా పనులకు ఎదురుగా సూచించిన తేదీలలో గం. 15.00 వరకు ఈ-టెండర్లు ఆహ్వానిస్తున్నాము.

1. టెండరు నెం. ఇ/జి/.29.1/జిఎస్/16/23-24 తేదీ. 21.07.2023 పని పేరు : విజయవాడ డివిజన్- జక్కోంపూడి సెక్షన్‌లో ఎడిఎస్/ఆకుల సహ డివిజన్ యందు గల్గుపడు (జడపట్టాలం మరియు చెట్టోలు(సిగ్నలింగ్) యార్డుల వద్ద గల పిఆర్‌ఎస్‌ఎన్ డివిజిలను బదిలీ ఎల్జిజిలో లర్జింమెంట్స్‌లో బలపరచుట. పూర్తి చేయుట కాలము: 6 నెలలు టెండరు విలువ: (రూ) 2876356-60/-, ధరావతుగ్/ ఐడి సిక్యూరిటీ (రూ) 57500/- టెండరు డాక్యుమెంట్ వెల: లేదు మూసివేయు తేదీ : 14.08.2023

2. టెండరు నెం. ఇ/జి.29/I/జిఎస్/17/23-24 తేదీ. 24.07.2023 పని పేరు : విజయవాడ డివిజన్- జక్కోంపూడి సెక్షన్‌లో ఎడిఎస్ మరియు ఎస్ వికెట్. డిలరేషన్ పెట్టుకు బ్రాక్స్‌పొగ్రపు పంటి ఎల్జిజిలో ఎనర్జీ కిస్తిమెంట్ చేయుట. పూర్తి చేయుట కాలము: 06 నెలలు టెండరు విలువ: (రూ) 18360231/-, ధరావతుగ్/ ఐడి సిక్యూరిటీ (రూ) 241900/- టెండరు డాక్యుమెంట్ వెల: లేదు మూసివేయు తేదీ : 16.08.2023

3. టెండరు నెం. ఇ/జి.29/I/జిఎస్/18/23-24 పని పేరు : విజయవాడ డివిజన్- అప్పుకోవడం భారత్ స్థిమితి పథకం కొరకు బలపరుచుట డివిజిలో యందలి పవర్ స్థిమితులో 22 బల్లెట్ పిక్షిలు, సంధ్రాణ, రవాణా, అమర్చుట, ఎలిక్ట్రిషనుకు, పనిచేయించుట మరియు బాధ్యత కల్పించుట. పూర్తి చేయు కాలము: 09 నెలలు టెండరు విలువ: (రూ) 56852400/-, ధరావతుగ్/ ఐడి సిక్యూరిటీ (రూ) 43430/- టెండరు డాక్యుమెంట్ వెల: లేదు మూసివేయు తేదీ : 16.08.2023

1) కొత్తపైన్ కంపెనీలకు పై టెండరు మూసివేయు తేదీకి ముందు రోజు కనీసం ఒప్పిన సమయాలు మార్పులు చేయబడినవి తెలుపుతూనే కొరకు మా వెబ్సైట్ "www.ireps.gov.in" సందర్శించవలసిందిగా మనవిచేయడమైనది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (ఎలక్ట్రికల్), విజయవాడ.

శాండల్ సోప్ సెగ్మెంట్ లో వినూత్నమైన మరియు ఆధునిక మేకోవర్ కు సజీవ సాక్ష్యం

జాతీయం, (విశాఖ సమాచారమ్): ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాల్లో చందనంతో స్నానం చేయడం వారి వారి సంస్కృతి సంప్రదాయాల్లో భాగంగా ఉంది. చందనం యొక్క పరిమళం మరియు తాజాదనం మనలో పాటిజివ్ ఆలోచనలను కలిగిస్తుంది. అంతేకాకుండా రోజంతా మనం ఉల్లాసంగా ఉండేలా చేస్తుంది. ప్రముఖ అంతర్జాతీయ స్థాయి బ్రాండ్ ఐటీసీ యొక్క ఫియామా, భారతదేశంలోని ప్రముఖ పర్సనల్ వాష్ బ్రాండ్‌లలో ఒకటి. ఈ మధ్యకాలంలో ఫియామా శాండల్‌వుడ్ ఆయిల్ మరియు ప్యాచౌలీ జెల్ బార్‌లను ప్రారంభించి... బాత్ సోప్ విభాగంలో సరికొత్త అవిష్కరణ దిశగా దూసుకుపోతోంది. ఐటీసీ ఫియామా శాండల్ సోప్ ఆధునికతకు అద్దం పడుతుంది. సంప్రదాయ శాండల్ సబ్బు.. పారదర్శక జెల్ బార్ ఆకృతితో కన్పిస్తూ వినూత్న అనుభవాన్ని అందిస్తుంది. అంతేకాకుండా, పాచౌలీ గంధపు నూనెతో ఒక ప్రత్యేకమైన అనుభవాన్ని అందిస్తుంది. అదే సమయంలో చందనపు పరిమళాల్ని అందిస్తూ సంప్రదాయ అంశాలను సంరక్షిస్తుంది.

ఈ సందర్భంగా ఐటిసి లిమిటెడ్ పర్సనల్ కేర్ ప్రొడక్ట్స్ బిజినెస్ డివిజన్ డివిజనల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ శ్రీ సమీర్ సత్పతి మాట్లాడుతూ, "ఫియామా శాండల్ దాని వినూత్న జెల్ బార్ ఫార్మాట్ విశిష్టమైన పదార్థాల మిక్స్ తో సరికొత్తగా రూపొందించబడింది. అదే సమయంలో సంప్రదాయాన్ని కాపాడుతూ.. ఈ స్మెల్లింగ్ జెల్ బార్ యొక్క రమ్మిక మందాన్ని కూడా నటించడం చాలా ఆనందంగా ఉంది. ఇది కొత్త అనుభవాన్ని ఇస్తుంది మరియు రమ్మిక యొక్క శక్తితో ఫియామా శాండల్ ప్రతీ ఒక్కరికీ కచ్చితంగా నచ్చుతుంది.

జెఎన్‌టియుకెలో మూడు రోజుల ఎఐ వర్క్‌షాప్

కాకినాడ, (విశాఖ సమాచారమ్): జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీ కాకినాడ (జెఎన్‌టియుకె) ప్రాంగణంలోని జెఎన్‌టియుకె, యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) మరియు డిజైన్ ఇన్నోవేషన్ సెంటర్ (డిఐసి)ల సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఆప్స్కిల్స్ సంస్థ సాంకేతిక సహకారంతో "డేటా సైన్స్ & మెషిన్ లెర్నింగ్ (ఎఐ)-లెవరేజింగ్ పైథాన్ టెక్నాలజీస్ ప్రాక్టికల్ అప్రోచ్" అనే అంశంపై మూడు రోజుల పాటు వర్క్‌షాప్ నిర్వహిస్తున్నారు.

జెఎన్‌టియుకె సెనేట్ హాలునందు నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి గౌరవనీయులైన ఉపకులపతి ప్రొ. జివిఆర్. ప్రసాద రాజు, ముఖ్యఅతిథిగా విచ్చేయగా, అతిథులుగా రిజిస్ట్రార్ ప్రొ.ఎల్. సుమలత, డిఐసి డైరెక్టర్ ప్రొ.పి. గోపాలకృష్ణ, యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.ఎం.హెచ్.ఎం. కృష్ణప్రసాద్, గౌరవ అతిథిగా ఐబిఎం అకడమిక్స్ డీన్ ప్రొ.జి.వారణాసి ఎస్.శాస్త్రిలు వేదికనలంకరించారు. వర్క్‌షాప్‌నకు సిఎస్ఇ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.ఇ.సునీత, ఈసిఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ కె.రూన్సీ రాణీలు కో-ఆర్డినేటర్‌లుగా వ్యవహరిస్తున్నారు.

ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ.జివిఆర్. ప్రసాదరాజు మాట్లాడుతూ నేటి యువత మరియు అధ్యాపకులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) గురించి మేధాశక్తితో ఆలోచించడం ఎంతో ముఖ్యమన్నారు. సమాజానికి అవసరాలే సమాజహితాన్ని కోరుకునే విధంగా సాఫ్ట్‌వేర్‌లను రూపొందించాలని సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) ద్వారా మానవునికి భవిష్యత్తులో సంభవించే ఆరోగ్యపరమైన సమస్యలను వైద్యులు గుర్తించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఇంజనీరింగ్ మొదటి సంవత్సరంలో చేరే విద్యార్థులు సిఎస్ఇ విభాగం వైపు మొగ్గు చూపుతున్నారనారు.

వర్క్‌షాప్‌నకు ఆప్స్కిల్స్ సంస్థ వారు సాంకేతిక సహకారం అందించడం అభినందనీయమన్నారు.

ప్రొ.జి.వారణాసి ఎస్.శాస్త్రి మాట్లాడుతూ పరిశోధక విద్యార్థులు, పిజి విద్యార్థులు ఆధునిక సాంకేతికతలపై పట్టు సాధించి వినూత్న ఆవిష్కరణలు, పరిశోధనలు చేపట్టేందుకు ఆసక్తి కనబర్చాలన్నారు.

ఈ కార్యక్రమంలో డిఏపి ప్రొ. కెవిఎస్జి. మురళీకృష్ణ, ఆప్స్కిల్స్ సాంకేతిక ప్రతినిధులు, 100 మంది అనుబంధ కళాశాలల అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, ఎంటెక్ మరియు ఎంసిఎ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దొరస్వామి నాయక్‌కు బెస్ట్ పేపర్ అవార్డు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): జెఎన్‌టియుకెలోని యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) గ్రంథాలయ విభాగాధిపతి డా.బి.ఆర్.దొరస్వామి నాయక్‌కు అంతర్జాతీయ సదస్సులో బెస్ట్ పేపర్ అవార్డు లభించడం అభినందనీయమని గౌరవనీయులైన ఉపకులపతి ప్రొ. జివిఆర్. ప్రసాదరాజు పేర్కొన్నారు. జెఎన్‌టియుకెలోని విసి ఛాంబర్ నందు బెస్ట్ పేపర్ అవార్డు పొందిన డా.బి.ఆర్.దొరస్వామినాయక్‌ను ఉపకులపతి ప్రొ. జివిఆర్. ప్రసాదరాజు అభినందించారు.

థాయిలాండ్ దేశంలోని ఖాన్ కేన్ యూనివర్శిటీలో ఈనెల 20 మరియు 21వ తేదీలలో రెండు రోజుల పాటు నిర్వహించిన 7వ అంతర్జాతీయ లైబ్రరీ & ఇన్ఫర్మేషన్ సైన్స్ సొసైటీ (ఇ-ఎలిబసిఎస్) ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్-2023లో యూనివర్శిటీ లైబ్రరీలలో లైబ్రరీ వనరులు మరియు సేవల యొక్క వినియోగదారుని వినియోగ సంతృప్తి: జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం కాకినాడ, ఆంధ్రప్రదేశ్, ఇండియా యొక్క కేస్ స్టడీ అనే అంశంపై డా. బిఆర్. దొరస్వామినాయక్ సమర్పించిన పరిశోధన పత్రానికి ఉత్తమ పేపర్ అవార్డు లభించినట్లు ఉపకులపతి ప్రొ. జివిఆర్. ప్రసాదరాజు తెలిపారు.

ఇప్పటికే కంబోడియా దేశంలోని కంబోడియా యూనివర్శిటీలో 2019 జనవరిలో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులోను, శ్రీలంక రాజధాని కొలంబోలో సెప్టెంబర్ 2021న నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో ప్రత్యక్షంగా పాల్గొని ప్రస్తుతం 3వ అంతర్జాతీయ సదస్సులో బెస్ట్ పేపర్ అవార్డులు లభించడం జెఎన్‌టియుకె యూనివర్శిటీకి గర్వకారణం అని ఉపకులపతి ప్రొ. జివిఆర్. ప్రసాదరాజు, రెక్టార్ ప్రొ. కెవి.రమణ, రిజిస్ట్రార్ ప్రొ.ఎల్.సుమలత, ఓఎస్‌డి ప్రొ.డి.కోటేశ్వరరావు, డిఏపి ప్రొ.కెవిఎస్జి. మురళీకృష్ణ, యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.ఎం.హెచ్.ఎం.కృష్ణప్రసాద్, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది, అసిస్టెంట్ లైబ్రేరియన్ బి.వెంకటేశ్వరరావు, గ్రంథాలయ సిబ్బంది డా.బి.ఆర్. దొరస్వామినాయక్‌ను అభినందించారు.

అంతర్జాతీయ సదస్సులలో పాల్గొనేలా ప్రోత్సహించిన యూనివర్శిటీ ఉన్నతాధికారులకు, యుసిఇకె ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్స్, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బందికి డా.బి.ఆర్.దొరస్వామినాయక్ కృతజ్ఞతలు తెలియజేశారు.

మసీద్‌ను ప్రారంభించిన స్వామీజీలు

భిన్న మతాల వారు ఒకే చోట అన్నదమ్ములా కలిసి ఉండడం బహుశా మన దేశంలోనే సాధ్యం అవుతుందేమో. ఒకరి మతాన్ని మరొకరు గౌరవించుకుంటూ, ఒకరి సాంప్రదాయానికి మరొకరు విలువనిస్తూ అంతా కలిసిపోయి నివసిస్తుంటారు. అప్పుడప్పుడు కొందరు మతపరమైన గొడవలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ అది సాధ్యపడడం లేదు. హిందూ ముస్లిం భాయి భాయి అనే మాటను పాటించుకుంటూ అంతా ఒక్కటిగా జీవిస్తున్నారు. ఈ క్రమంలోనే హిందూ ముస్లింల ఐక్యతను చాటి చెప్పే ఘటన ఒకటి వైరలిగా మారింది. అదేటంటే కర్నూటకలోని కొప్పల్ జిల్లాలో స్వామిజీలు మసీదును ప్రారంభించారు.

పూర్తి వివరాల్లోకి వెళ్తే కుకనూర్ తాలుకాలోని కొలిపేట్ పట్టణం భానాపూర్ గ్రామంలో ముస్లింలు ఇటగి మసీదును నూతనంగా నిర్మించారు. స్థానిక ముస్లిం నాయకులు మసీదును హిందూ స్వామీజీలచే ప్రారంభించాలని భావించారు. ఈ క్రమంలోనే యలబుర్గా శ్రీధర్ మురుడి మఠానికి చెందిన బసవలింగ శివాచార్య స్వామీజీ, కుకనూరు అన్నదానేశ్వర శాఖామఠానికి చెందిన మహదేవయ్య స్వామిజీని వారు ఆహ్వానించారు. ముస్లిం సోదరుల ఆహ్వానం మేరకు అక్కడికి చేరుకున్న స్వామిజీలు మసీదును ప్రారంభించారు. అనంతరం హిందూ సంఘాల నాయకులు స్వామిజీల పాదాలు కడిగి, పాదాభివందనం చేశారు. ముస్లిం సంఘాల నాయకులు స్వామీజీల పాదాలు కడిగేందుకు నీరు అందించారు. అలాగే స్వామిజీలకు హారతి ఇచ్చేందుకు సహకరించారు. ప్రస్తుతం ఈ ఘటనపై అంతటా ప్రశంసలు కురుస్తున్నాయి.

"మన ప్రవర్తనలు యువ తరానికి ఆదర్శంగా ఉండాలి. అప్పుడే సమాజంలో శాంతి నెలకొనుంది" అని బసవలింగ శివాచార్య స్వామీజీ అన్న

రోజూ ఉదయాన్నే నానబెట్టిన మెంతులు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు

మన ఇంటి వంటగదిలో అనేక ఆరోగ్యాన్ని ప్రోత్సహించే ఉత్పత్తులు ఉన్నాయి. ముఖ్యంగా పెద్దె తీసుకుంటే అందులోని ప్రతి వస్తువు శరీరంలో మాయాజాలాన్ని కలిగిస్తుంది. అందులో మెంతులు ఒకటి.

చేదు రుచిని కలిగి ఉండే మెంతికూరను వివిధ వంటలలో మసాలాగా ఉపయోగిస్తారు. రోజూ మెంతికూర తీసుకోవడం వల్ల శరీరంలో వేడి తగ్గుతుందని మనందరికీ తెలుసు.

అయితే రాత్రి పడుకునే ముందు మెంతికూరను నీళ్లలో నానబెట్టి, మరుసటి రోజు ఉదయం ఖాళీ కడుపుతో ఆ నీటిలో నానబెట్టిన పెనరవప్పును తీసుకుంటే ఇంకా మంచి ఫలితాలు వస్తాయి.

ప్రతి రోజు ఉదయం ఖాళీ కడుపుతో నీటిలో నానబెట్టిన ఒక చెంచా మెంతికూర తినడం వల్ల కలిగే ప్రయోజనాలు క్రింద ఉన్నాయి.

1. **జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది:** మెంతులు సహజసిద్ధమైన యాంటాసిడ్. దీన్ని తీసుకోవడం వల్ల అసిడిటీ, కడుపు ఉబ్బరం, కడుపు ఉబ్బరం వంటి జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే పెనరవప్పును నీటిలో నానబెట్టి, ఆ నీటితో మెంతికూరను సేవిస్తే మరింత మెరుగైన ఫలితాలు వస్తాయి.

2. **కొలెస్ట్రాల్ కట్టుబడి ఉంటుంది:** ఈ రోజుల్లో చాలా మందికి కొలెస్ట్రాల్ సమస్యలు ఉన్నాయి. కొలెస్ట్రాల్ నియంత్రణలో లేకపోతే, అది గుండెపోటు వంటి గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది. ఈ కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలో మెంతులు ఎంతగానో సహకరిస్తాయి. అందుకు మెంతి కూరను నీళ్లలో నానబెట్టి ఆ నీటితో సేవించాలి. తద్వారా మెంతికూరలోని ఫ్లేవనాయిడ్స్ శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. కొలెస్ట్రాల్ సమస్య ఉన్నవారు దీన్ని రోజూ తీసుకుంటే కొలెస్ట్రాల్ కచ్చితంగా అదుపులో ఉంటుంది.

3. **బహిష్టు నొప్పి తగ్గుతుంది:** స్త్రీలు రోజూ మెంతికూరను నీటిలో నానబెట్టి, మెంతికూరను నీటితో కలిపి తీసుకుంటే, దానిలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు బుతు నొప్పి మరియు నొప్పి నుండి ఉపశమనం కలిగిస్తాయి. మెంతి నీటిలో ఉండే ఆల్కలాయిడ్స్ బుతు నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి.

4. **బరువు తగ్గడంలో సహాయపడుతుంది:** ఈ రోజుల్లో ఊబకాయం చాలా మందిని ఆందోళనకు గురిచేస్తోంది. మీరు కూడా ఊబకాయంతో బాధ పడుతున్నారా? బరువు తగ్గడానికి ప్రయత్ని స్తున్నారా? కాబట్టి ప్రతిరోజూ మెంతికూరను నానబెట్టి ఉదయం ఖాళీ కడుపుతో తినండి. ఇది శరీరం యొక్క జీవక్రియను పెంచుతుంది, శరీరంలో వేడిని ఉత్పత్తి చేస్తుంది మరియు బరువు తగ్గించే ప్రక్రియను వేగవంతం చేస్తుంది.

5. **చర్మం మరియు జుట్టుకు మంచిది :** మెంతికూరలో డయోస్జెనిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇందులో యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇవన్నీ చర్మం మరియు జుట్టుకు ఎటువంటి హాని కలిగించకుండా మంచి రక్షణను అందిస్తాయి మరియు ఆరోగ్యంగా మరియు అందంగా ఉండటానికి సహాయపడతాయి. కాబట్టి మీరు ఎక్కువ కాలం యవ్వనంగా, అందంగా కనిపించాలంటే మెంతికూరను నానబెట్టి రోజూ తినండి.

దంతాల మధ్య గ్యాప్ పోగొట్టుకోవడానికి ఇలా చేసి చూడండి!

నవ్వే ముఖం ముఖానికి అందాన్ని ఇస్తుంది. తెల్లగా మరియు ఆరోగ్యంగా ఉండే దంతాలు ఆ చిరునవ్వును అందంగా మారుస్తాయి. దంతాల ప్రాముఖ్యత గురించి సామెత చెబుతుంది. దంతాలను చూసి శరీర ఆరోగ్యాన్ని తెలుసుకోవచ్చునని వైద్యశాస్త్రం చెబుతోంది. కాబట్టి మీరు మీ దంతాలను శుభ్రంగా మరియు ఆరోగ్యంగా ఉంచుకుంటే, మీ ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే కారకాల నుండి సులభంగా తప్పించుకోవచ్చు. ఈ విభాగంలో మీరు మీ దంత ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో వివరాలను కనుగొంటారు.

కృత్రిమ దంతాలు: డెంటల్ క్లినిక్‌లో, మీరు రెండు దంతాల మధ్య అంతరాన్ని మూసివేయడానికి రెండు దంతాల మధ్య దంత ఇంప్లాంట్‌ను ఉంచవచ్చు. చిన్న దంతాలు ఉన్నవారికి ఇది అనుకూలంగా ఉంటుంది. కానీ అన్ని దంతాల మధ్య ఖాళీలు ఉంటే వాటిని పూరించడం తప్పు. మీరు అలా స్టఫ్ చేయడానికి ప్రయత్నిస్తే, దంతాల చిగుళ్ళు ప్రభావితం కావచ్చు. దంతాలు పెద్దవిగా మరియు కృత్రిమంగా కనిపిస్తాయి.

బ్రష్ : బ్రష్‌లు మూడు రకాలుగా లభిస్తాయి - హార్డ్, మీడియం మరియు సాఫ్ట్. దంతవైద్యులు సాధారణంగా హార్డ్ బ్రష్‌లను సిఫారసు చేయరు. పంటి నొప్పి సమస్య ఉన్నవారు సాఫ్ట్ టైప్ టూత్ బ్రష్ లు వాడాలి మరికొందరు మీడియం టైప్ బ్రష్ లు మాత్రమే వాడాలి. బ్రష్ హెడ్ చిన్నగా ఉండేనే మంచి బ్రష్ అవుతుంది. అప్పుడు మాత్రమే దంత వరుసలోని అన్ని ప్రాంతాలను చేరుకోవడానికి మరియు శుభ్రం చేయడానికి సౌకర్యంగా ఉంటుంది.

రెండుసార్లు : రోజుకు రెండుసార్లు ఉదయం మరియు రాత్రి పళ్ళు తోముకోవడం అవసరం. అలాగే తిన్న తర్వాత ప్రతిసారి పుక్కిలించడం అవసరం. ఇది ఆహారపదార్థాలు పళ్లకు అంటుకోకుండా చేస్తుంది.

అయిల్ పుల్లింగ్ : ప్రతిరోజూ ఉదయం పళ్ళు తోముకుండా స్వచ్ఛమైన అవనూనెతో స్విప్ చేయడం వల్ల దంతాల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. అయిల్ పుల్లింగ్ కేవలం దంతాల ఆరోగ్యాన్ని కాపాడదు. శరీరంలో కొన్ని మంచి ఆరోగ్య మార్పులు కూడా సంభవిస్తాయి.

ఫ్లాస్కింగ్ : బ్రష్ చేయడం ద్వారా దంతాల ముందు, పైభాగం మరియు వెనుక భాగాన్ని శుభ్రం చేస్తాము. అయితే, బ్రష్ రెండు దంతాల మధ్య ప్రాంతానికి చేరుకోదు. ఇక్కడే ఆహార కణాలు చిక్కుకుపోతాయి. రోజూ ఫ్లాస్ చేయడం వల్ల దంతాల మధ్య ఉన్న ఆహార కణాలను తొలగించవచ్చు. మైనం పూసిన ఒక సన్నని దారం రెండు దంతాల మధ్య పంపబడుతుంది మరియు ఆహార కణాలు మరియు శిథిలాలను తొలగించడానికి శాంతముగా పైకి క్రిందికి లాగబడుతుంది. ఈ ప్రయోజనం కోసం డెంటల్ ఫ్లాసింగ్ కార్డ్‌లను మాత్రమే కొనుగోలు చేయాలి మరియు ఉపయోగించాలి.

సహజంగా శుభ్రపరచడం: రోజూ ఒకటి లేదా రెండు కప్పుల కంటే ఎక్కువ కాఫీ, టీ మొదలైనవి తాగవద్దు. ధూమపానం, మద్యం సేవించడం, కోలా కలిపిన శీతల పానీయాలు తాగడం, పుచ్చకాయ తినడం వల్ల పళ్లపై మరకలు ఏర్పడి దంతాల ఆరోగ్యం దెబ్బతింటుంది.

దంతాలకు దెబ్బలు నిరోధించడానికి: స్కేటింగ్, బాక్సింగ్ మరియు ఫుట్‌బాల్ ఆటలలో పిల్లలు ముఖం మీద దెబ్బలు తగిలే అవకాశం ఉంది. వారు తమ నోటిలో రబ్బరు వలె అనువైన 'మౌత్ గార్డ్' పరికరంతో ఆడుకోవచ్చు. పిల్లల దవడ పరిమాణం ప్రకారం దీన్ని చేయవచ్చు. ఇది ఆడేటప్పుడు దంతాలకు నేరుగా దెబ్బతినకుండా నివారించవచ్చు.

ఉప్పు: దంతాలు తెల్లబడటానికి ఉప్పు చాలా ప్రభావవంతంగా ఉంటుంది. రోజూ ఉప్పునీటితో పుక్కిలించడం మేలు చేస్తుంది.

పండ్లు: చెరకు మరియు పైనాపిల్ వంటి పండ్లు తినడం ద్వారా దంతాల మధ్య ఉండే ఆహారం మరియు ఇతర పదార్థాలు న్యాచురల్‌గా బ్రషిట్ అయిపోతాయి. కాబట్టి ఎలైనంతగా నమిలి తినడం మరియు పీచుపదార్థాలున్న పళ్ళు తినడం మంచిది.

క్లిప్ ధరించి: "క్లిప్‌లు ఉత్తమ ఎంపిక. ఇది దవడ ఎముకకు దగ్గరగా దంతాలను తరలించడానికి అనుమతిస్తుంది మరియు శాశ్వత చికిత్సగా పరిగణించబడుతుంది. "మీరు క్లిప్‌లను ధరించడానికి ఇష్టపడకపోతే, ఇప్పుడు రంగులేని, దంతాల మీద సరిపోయే కవర్-పంటి ఉపకరణాలు ఉన్నాయి. ఇది నిర్ణీత వ్యవధిలో ధరించాలి. దంతాలు కదలడం ప్రారంభించినప్పుడు, మరొక "సెట్" అందించబడుతుంది. ఆర్థోడాంటిస్టును సంప్రదించి, దంతాలను సరిచేయడానికి కనీసం ఒక సంవత్సరం పాటు నిరంతర చికిత్సగా వాటిని ధరించండి.

క్లిప్ రకాలు: దంతాల మధ్య ఖాళీలను పరిష్కరించడానికి మరియు దంతాలను సమలేఖనం చేయడానికి క్లిప్పింగ్ శాశ్వత పరిష్కారం. ఈ క్లిప్‌లను తాత్కాలికంగా లేదా శాశ్వతంగా ధరించవచ్చు. కానీ క్లిప్ అన్‌లో ఉన్నప్పుడు దంతాల మీద పేరుకుపోయిన మురికి మరియు చెత్తను శుభ్రం చేయడం అవసరం.

ముఖం, మెడ మీద ఇబ్బంది పెట్టే పులిపిర్లు పైనాపిల్, వెల్లుల్లి రసాన్ని రాస్తే రాలిపోతాయా

కొంతమందికి చర్మంపై స్థానికీకరించిన మొటిమలు ఉంటాయి. ఈ మొటిమలు పుట్టుమచ్చలా కనిపిస్తాయి. దీంతో ఎలాంటి సమస్య లేదు. అయితే ఇవి అందాన్ని పాడు చేస్తున్నాయి. ఈ మొటిమలకు కారణం కొల్లాజెన్ మరియు రక్త నాళాలు కలిసి చర్మం పైభాగంలో మొటిమలను ఏర్పరుస్తాయి.

మన ఇంటి వంటగదిలో ఉన్న కొన్ని వస్తువులను క్రింద జాబితా చేసాము. నొప్పి లేకుండా మీ శరీరం నుండి మొటిమలను తొలగించడానికి మీరు వాటిలో దేనినైనా ఉపయోగించవచ్చు.

అల్లం: ప్రతి ఇంట్లో అల్లం ఉంచుతాం. ఈ అల్లం తురుము లేదా గ్రైండ్ చేసి దాని నుండి రసాన్ని తీయండి. మొటిమలపై రసాన్ని ఎప్పటికప్పుడు ఉంచాలి. మొటిమ దానికదే రాలిపోతుంది. పెద్ద మొటిమ అయితే గూడులో పెట్టుకోవచ్చు.

అనాస పండు: పైనాపిల్ ఆశ్చర్యంగా ఉందా? అవును. పైనాపిల్ రసాన్ని మొటిమల పై రాస్తే మొటిమలు రాలిపోతాయి.

ఉల్లిపాయ రసం : ఒక చిన్న ఉల్లిపాయ రసాన్ని గ్రైండ్ చేయండి లేదా పౌండ్ చేసి ఆ రసాన్ని మొటిమల మీద రాయండి. మొదటి సారి చిరాకుగా అనిపించింది. కానీ వెంటనే మొటిమ రాలిపోతుంది.

ఆపిల్ సైడర్ వెనిగర్ : యాపిల్ సైడర్ వెనిగర్ కొవ్వును కరిగించడమే కాకుండా మొటిమలను కూడా కరిగిస్తుంది. ప్రతి రోజూ ఉదయం మరియు సాయంత్రం కొన్ని చుక్కల యాపిల్ సైడర్ వెనిగర్ మొటిమల మీద వేస్తే మొటిమలు మాయమవుతాయి.

టీ ట్రీ ఆయిల్ : మీరు పైన పేర్కొన్న ఇతర పదార్థాల నుండి తేలికపాటి చికాకును అనుభవిస్తే మీరు టీ ట్రీ ఎసెన్షియల్ ఆయిల్‌ను విస్తారంగా ఉపయోగించవచ్చు. చల్లగా ఉంటుంది. మొటిమ మచ్చ కూడా గుర్తించబడకుండా రాలిపోతుంది.

నిమ్మరసం: చర్మ సమస్యలకు నిమ్మకాయ అద్భుతమైన ఔషధం అని అందరికీ తెలిసిందే. ఇది మొటిమలకు కూడా వర్తిస్తుంది. మొటిమ ఉన్న చోట నిమ్మరసాన్ని తరచుగా రాసుకుంటే మొటిమ చాలా త్వరగా రాలిపోతుంది.

వెల్లుల్లి : వెల్లుల్లి ఉల్లి లాంటిది. మీరు దీన్ని మొదటిసారి ఉపయోగించినప్పుడు, ఇది కొంత చికాకు కలిగించవచ్చు. కానీ వెల్లుల్లి పైన పేర్కొన్న అన్ని పదార్థాల కంటే మొటిమలను వేగంగా రాలిపోయేలా చేస్తుంది.

అలోవెరా జెల్ : అలోవెరా ఒక కూలింగ్ ఏజెంట్. కాబట్టి మీరు పిల్లలకు మొటిమలు ఉన్న ప్రదేశాలలో ఈ జెలను అప్లై చేయవచ్చు. నొప్పి లేదా చికాకు లేకుండా మొటిమలు రాలిపోతాయి.

మొక్కజొన్న ప్రయోజనాలు తెలిస్తే అస్సలు వదిలిపెట్టరు

మొక్కజొన్న అంటే దాదాపు తెలియని, తినని వారుండరు. మొక్కజొన్నలో విటమిన్లు పుష్కలంగా లభ్యమవుతాయి. మొక్కజొన్నతో చేసిన ఆహార పదార్థాలు తిన్నా మంచిదేనని నిపుణులు సూచిస్తున్నారు. అందులోనూ ప్రస్తుతం ఉన్న వర్షాకాలంలో వేడివేడిగా కాల్చిన మొక్కజొన్న తింటుంటే అహా!... ఆ రుచే వేరు. మొక్కజొన్న గింజలు మంచి బలమైన ఆహార పదార్థం.

వీటిల్లో లినోలిక్ ఆసిడ్, విటమిన్ ఇ, బి 1, బీ 6, నియాసిన్, ఫోలిక్ ఆసిడ్‌లు ఎక్కువగా ఉంటాయి. మొక్కజొన్నలో ఉండే పీచు పదార్థం జీర్ణక్రియకు బాగా పనిచేస్తుంది. వర్షాకాలంలో కాల్చిన మొక్కజొన్న తింటే వివిధ రకాల వైరస్‌లు, బ్యాక్టీరియా నుండి రక్షిస్తుంది. వర్షపు నీటిలో తడిస్తే చర్మం దెబ్బతినే అవకాశం ఉంది. కాబట్టి ఈ నష్టాన్ని నివారించడానికి కాల్చిన మొక్కజొన్న తింటే మేలు.

రకరకాల వ్యాధులకు ఇది ఒక రకంగా యమదుడు లాంటిదని చెప్పవచ్చు. వర్షాకాలంలో జుట్టు తరచుగా రాలిపోతుంది. గరుకుగా కూడా మారుతుంది. ఆటువంటి పరిస్థితిలో మీరు మొక్కజొన్న తినడం ద్వారా ప్రయోజనాలను పొందవచ్చు. మొక్కజొన్న తినడం వల్ల జుట్టు తేమగా ఉంటుంది. ఇది జుట్టు పెరుగుదలకు కూడా సహాయ పడుతుంది.

మొక్కజొన్న గురించి ఎంత చెప్పినా తక్కువే అని చెప్పవచ్చు. దీనిలో కాలసినన్ని మినరల్స్ ఉంటాయి. మెగ్నీషియం, జరన్, కాపర్, ఫాస్పరస్ వంటివి ఉంటాయి కాబట్టి వీటిని తింటే ఎముకలు గట్టిపడతాయి. ఇందులో ఉండే లినోలి యాసిడ్ చర్మమంటలను, ర్యాషెలను తగ్గిస్తుంది.

మొక్కజొన్న మధుమేహంతో బాధపడే వారికి చాలా మంచి చేస్తుంది. అందువల్ల మొక్కొజొన్నను రెగ్యులర్‌గా ఏదో ఒక రూపంలో తీసుకోవడం శరీరానికి మంచిది. మ్మొక్కజొన్నలో అధికంగా ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని కాంతిమంతంగా ఉంచడమేకాక శరీరంపై ముడతలు రాకుండా చేస్తాయట.

ఇన్సులిన్ లెవెల్స్‌ను ప్రభావితం చేసే దాల్చిన చెక్క

వంటిల్లు వైద్యశాల అని ఊరికే అనలేదు పెద్దలు. ఆడవారు వంట గదిలో ఉపయోగించే వాటితో ఎన్నో వ్యాధులకు, సమస్యలకు చెక్ పెట్టవచ్చు. కాస్త శ్రద్ధ తీసుకుని రోజూ వాడటం వల్ల సమస్యలకు దూరంగా ఉంటాం. వంటింట్లో మనకు అద్భుతంగా ఉపయోగించే పదార్థం 'దాల్చిన చెక్క'. దీన్ని మనం ఎక్కువగా పలావ్, బిర్యాని, మసాల వాటిల్లో ఎక్కువగా ఉపయోగిస్తాం. అయితే ఈ దాల్చిన చెక్కను ఇలా కూడా వాడితే చాలా హెల్త్ ప్రాబ్లమ్స్‌కి బైబై చెప్పవచ్చు.

ప్రస్తుతం అధిక బరువతో చాలా మంది బాధపడుతున్నారు. జీవనశైలిలో మార్పులు, ఆహారపు అలవాట్లు మారడం, నిద్రలేమి, పని ఒత్తిడి, టెన్షన్‌కు గురవ్వడంతో శరీరంలో కొవ్వు పెరిగిపోతుంది. దీని వల్ల డయాబెటిస్, రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులకు దారి తీస్తుంది.

దాల్చిన చెక్కలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు అనేక సమస్యలను దూరం చేస్తాయి. దాల్చిన చెక్క వేడి రుచిని కలిగి ఉంటుంది.

మన ఆహారంలోకి దాల్చిన చెక్కను చేర్చుకోవడం ద్వారా శరీరంలో కొవ్వు త్వర గా కరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. దాల్చిన చెక్కలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు పొట్టలోని చెడు బ్యాక్టీరియాను తొలగించి మనం తీసుకున్న ఆహారాన్ని సాఫీగా జీర్ణం అయ్యేలా చేస్తుంది.

రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడం వల్ల శరీరంలో కొవ్వు పెరిగే అవకాశం ఎక్కువగా ఉంది. దాల్చిన చెక్క మన ఆహారంలో చేర్చుకుంటే శరీరంలో ఇన్సులిన్ ప్రభావం చేరి రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచుతుంది.

దాల్చిన చెక్క పొడిని స్మూతీ, జ్యూస్‌లలో వేసుకున్నా మంచిదే.

దాల్చిన చెక్కలో ఉండే క్రోమియం ఆకలిని అదుపులో ఉంచుతుంది. శరీరంలో గ్లూకోజ్ స్థాయిల్ని న్యూట్రల్ చేసి బరువు తగ్గేందుకు సహాయపడుతుంది.

అయితే దాల్చిన చెక్కను ఎక్కువగా వాడకూడదు. దీన్నితక్కువ మోతాదులో తీసుకోవడం మంచిది. ఎక్కువగా తీసుకుంటే శరీరానికి వేడి చేస్తుంది. వేసవిలో దీన్ని వాడకపోవడమే బెటర్.

బ్లాక్ గ్రేప్స్ తింటే ప్రయోజనాలు ఎన్నో

నల్ల ద్రాక్ష. ద్రాక్షలలో రెండుమూడు రకాలు వున్నప్పటికీ ద్రాక్ష వల్ల ప్రయోజనాలు దాదాపు ఒకేలా వుంటాయి. ఈ నల్ల ద్రాక్షతో కలిగే ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాము. రక్తనాళాలలో రక్తనరఫరాను మెరుగు పరచడం ద్వారా నల్ల ద్రాక్ష గుండె ఆరోగ్యాన్ని కాపాడుతాయి. కంటి ఆరోగ్యానికి మేలు చేసే పోషకాలు నల్ల ద్రాక్షలో పుష్కలంగా వున్నాయి.

యాంటిఆక్సిడెంట్ గుణాలు వున్నందున క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను నిరోధిస్తాయి.

ద్రాక్షలో రిబోఫ్లేవిన్ వున్నందున, పైగ్రేస్‌లలో బాధపడేవారికి ఇవి ప్రయోజన కరంగా ఉంటాయి.

నల్ల ద్రాక్ష ఇన్సులిన్ నియంత్రణను మెరుగుపరిచి మధుమేహం నివారణలో ప్రభావవంతంగా పనిచేస్తాయి.

బ్లాక్ గ్రేప్ సీడ్ ఆయిల్‌లో వున్న యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ - ఇ తలపై రక్త ప్రసరణను మెరుగుపరచి కేశాలకు మేలు చేస్తాయి. నల్ల ద్రాక్షలో విటమిన్ సి, కె, ఎలతో పాటు ఫ్లేవనాయిడ్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి.

ఒక నెల మాంసం మానేస్తే శరీరంలో కనిపించే మార్పులేంటో తెలుసా

ఒక నెల పాటు మాంసాహారం మానేస్తే ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. ఇలా చేయడం వల్ల మీ శరీరంలో వచ్చే మార్పులే మీరే ఆశ్చర్యానికి కూడా గురవుతారని పేర్కొంటున్నారు. మాంసాహారాన్ని వదిలివేయడం వల్ల శరీరంలో చాలా పెద్ద మార్పులకు కారణమవుతుందని పలు అధ్యయనా ల్లో సైతం తేలింది. ఇది మీ శరీరం లోపల నుంచి బయట వరకు ప్రభావవంతంగా కనిపిస్తుందని నిపుణులు సైతం పేర్కొంటున్నారు. అవేంటో తెలుసుకోండి.

మీ రక్తపోటును మెరుగుపరుస్తుంది: మాంసాహార ఆహారాలలో తరచుగా ఉప్పు ఎక్కువగా ఉంటుంది. దీని వలన రక్తపోటు పెరుగుతుంది. దీనిని కొంతకాలం మానేయడం వల్ల మీ రక్తపోటు మెరుగుపడుతుంది.

కొలెస్ట్రాల్ స్థాయి తగ్గుతుంది: నాన్-వెజిటేరియన్ ఫుడ్‌లో కొవ్వు ఎక్కువగా ఉంటుంది. దాని కారణంగా కొలెస్ట్రాల్ స్థాయి పెరుగుతుంది. ఒక నెల పాటు మాంసాహారం మానేయడం ద్వారా, మీ కొలెస్ట్రాల్ స్థాయి స్వయంచాలకంగా తగ్గుతుంది.

బరువు తగ్గుతుంది: శాఖాహార ఆహారంలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.. బరువు తగ్గడంలో సహాయపడుతుంది. అందుకే నెల రోజుల పాటు మాంసాహారం మానేయడం వల్ల బరువు తగ్గవచ్చు.

ర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది: శాకాహార ఆహారంలో విటమిన్లు, ఖనిజాలు అధికంగా ఉంటాయి. ఇది చర్మాన్ని ఆరోగ్యవంతంగా చేస్తుంది. ఒక నెల పాటు మాంసాహారం మానేయడం ద్వారా, మీ చర్మం మెరుగుపడుతుంది.

శక్తి స్థాయి మెరుగుపడుతుంది: శాకాహార ఆహారంలో క్యాలరీ కంటెంట్ తక్కువగా ఉంటుంది. కానీ ఇది శక్తి వనరుగా పనిచేస్తుంది. ఒక నెల పాటు మాంసాహారాన్ని వదులుకోవడం ద్వారా మీ శక్తి స్థాయిలు మెరుగుపడతాయి. ఈ మార్పులే కాకుండా, మీ జీవనశైలిలోని అనేక ఇతర అంశాలలో మార్పులను గమనించవచ్చుంటున్నారు.

వడగళ్ల వాన దెబ్బకు విమానం అత్యవసర ల్యాండింగ్

ఇటలీలోని మిలన్ నుంచి అమెరికాలోని న్యూయార్క్ జేకేఎఫ్ ఎయిర్ పోర్టుకు బయల్దేరిన విమానం తీవ్రంగా దెబ్బతిని రోమ్‌లో అత్యవసరంగా ల్యాండ్ అయ్యింది. డెల్టా ఎయిర్‌లైన్స్‌కు చెందిన 185 నంబర్ విమానం 215 మంది ప్రయాణికులతో మిలన్ నుంచి బయల్దేరింది. ఆ సమయంలో వాతావరణం అనుకూలంగానే ఉంది. కానీ, ప్రయాణం అరంభించిన 15 నిమిషాల తర్వాత తీవ్రమైన వడగళ్లు, పిడుగులతో కూడిన వానలో చిక్కుకుంది. దీంతో విమానం ముక్కు, రెక్కలు తీవ్రంగా ధ్వంసమయ్యాయి. విమానాన్ని నియంత్రించడం పైలట్లకు ఇబ్బందికరంగా మారింది. దీంతో విమానాన్ని అత్యవసరంగా రోమ్‌లో ల్యాండింగ్ చేశారు.

ఈ విషయంపై డెల్టా ఎయిర్‌లైన్స్ ప్రతినిధి మాట్లాడుతూ.. "మిలన్ నుంచి న్యూయార్క్ బయల్దేరిన డెల్టా ఫ్లైట్ 185ను వాతవరణం కారణంగా రోమ్‌లో ల్యాండ్ చేశాం. ప్రయాణికులు సురక్షితంగా ఉన్నారు" అని వెల్లడించారు. ప్రస్తుతం విమానం స్థితిని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని వెల్లడించారు. విమానానికి జరిగిన నష్టాన్ని మాత్రం సంస్థ వెల్లడించలేదు. కానీ, ప్రయాణికులు సోషల్ మీడియాలో పోస్టు చేసిన చిత్రాల్లో విమానం ముక్కు పూర్తిగా ధ్వంసమైనట్లు ఉంది. దీంతోపాటు రెండు ఇంజన్లు, రెక్కలు కూడా వడగళ్ల కారణంగా దెబ్బతిన్నాయి. విమానంలో 215 మంది ప్రయాణికులు, 8 మంది సహాయక సిబ్బంది, ముగ్గురు పైలట్లు ఉన్నారు.

వడగళ్ల వర్షంలో చిక్కుకొన్నాక విమానం ఒక్కసారిగా అదుపు తప్పింది.ప్రయాణికులు వెల్లడించారు. ఒక దశలో విమానం ముక్కలైపోతుందేమోనని తాము భయపడ్డామని ఓ ప్రయాణికురాలు పత్రికలకు వెల్లడించారు. రోలర్ కోస్టర్ ఎక్కినట్లు తమకు అనిపించిందని తన అనుభవాన్ని పంచుకొన్నారు.

యోగాతో మనశ్శాంతి

పరవాడ, (విశాఖ సమాచారమ్): ప్రతిరోజు ఎన్నో సమస్యలతో మనము సతమతమవుతూ మనశ్శాంతి లేకుండా జీవిస్తున్నామని, యోగతో మనశ్శాంతిగా ఉండవచ్చునని పరవాడ ఎంపీపీ పైల వెంకట పద్మలక్ష్మి శ్రీనివాస్ అన్నారు. పరవాడ మండలం వెన్నలపాలెం ఏసి కళ్యాణమండపంలో ఎన్టిపిసి సిఎస్ఆర్ల భాగంగా అనకాపల్లి జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యోగ పోటీలను ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ భారతదేశం ఆధ్యాత్మిక పురాతన సంస్కృతైన యోగా ద్వారా ఎటువంటి ప్రతికూలమైన వాతావరణానైనా ఎదుర్కొనే సమర్థతను యోగా, ధ్యానం వలన పొందవచ్చునని అన్నారు. యోగా ద్వారా సంపూర్ణమైన ఆరోగ్యం సంరక్షణ మరియు ఏకాగ్రత పెరిగేకొద్ది ఎక్కువ జ్ఞానాన్ని అర్థించవచ్చునని, అది మనస్సును, ఆత్మను, శరీరాన్ని ఏకం చేసే మహోన్నతన సాధనం అని అన్నారు. చదువుతో పాటు యోగాసనాలు కూడా అలవాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెన్నెల అప్పారావు, మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, మండల కెసిఎస్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, సెందుర్తి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పైల అప్పలనాయుడు, ఎంఈఓ శైలజ, పరవాడ పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, వై.సి.పి నాయకులు వెన్నెల సింహాద్రి, మానవరపు ముత్యాల నాయుడు, యోగ గురువు అంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

దేశ రాజధానిలో కళ్ల కలక కలవరం

ఢిల్లీ: గత కొద్ది రోజులుగా ఢిల్లీ సహా చుట్టు పక్కల ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా దేశ రాజధానిని వరదలు ముంచెత్తాయి. ఈ క్రమంలోనే ఢిల్లీ వాసులను కళ్ల కలక కలవరపెడుతోంది. గత కొన్ని రోజులుగా ప్రతి రోజూ సుమారు 100కపైగా కళ్లకలక కేసులు నమోదవుతున్నట్లు ఢిల్లీ ఎయిమ్స్‌లోని ఆరోప్ సెంటర్ ఫర్ అప్తాలమిక్ సైన్సెస్ చీఫ్ డా. జేఎస్ తితియాల్ తెలిపారు. "రోజూ 100కు పైగా కళ్ల కలక కేసులు వస్తున్నాయి. ఇది సీజనల్ వ్యాధి. సాధారణంగా సీజనల్‌గా వచ్చే ఫ్లూ వ్యాధులతోపాటు వైరస్ కారణంగా కళ్ల కలక వస్తుంది" అని డా. జేఎస్ తితియాల్ వెల్లడించారు.

"ఢిల్లీ ఎన్సీఆర్‌లో గతేడాది ఇదే సీజన్‌లో నమోదైన కళ్ల కలక కేసులతో పోల్చినప్పుడు ఈ ఏడాది రెట్టింపు సంఖ్యలో కేసులు వచ్చాయి. ఇది వైరస్ వ్యాప్తికి అద్దం పడుతోంది. కళ్ల కలక వ్యాప్తి చెందకుండా అవగాహన కల్పించాలి. బయట నుంచి వచ్చిన తర్వాత చేతులను శుభ్రంగా కడుక్కోవాలి. ఫ్లూ లక్షణాలు ఉన్నవారికి దూరంగా ఉండటం మంచిది. కళ్ల కలక సోకిన వ్యక్తి నల్లటి కళ్లద్దాలు ధరించాలి. స్విమ్మింగ్ పంట్ వాటికి దూరంగా ఉండాలి. అలానే, చిన్నారుల్లో ఈ లక్షణాలు ఉంటే వారిని పాఠశాలకు పంపొద్దు. రద్దీగా ఉండే ప్రదేశాలకు కూడా వెళ్లకపోవడం మేలు. కళ్లు ఎర్రబారిపోయి నీరు రావడం, రాత్రిపూట పూర్తిగా ఊసులతో మూసుకొని పోవడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. సాధారణ కళ్ల కలక వస్తే వారం రోజుల తర్వాత తగ్గిపోతుంది. అదే వైరస్‌తో కూడిన కళ్ల కలక వస్తే మూడు వారాల పాటు ఉంటుంది" అని డా. జేఎస్ తితియాల్ తెలిపారు.

డైట్ లో నూతన సాంకేతికత పెంపొందించే డీప్ లెర్నింగ్ కోర్స్, లైవ్ ప్రాజెక్ట్స్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక డైట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో డేటా ప్రో అధ్యర్యంలో రెండు వారాల పాటుగా జరిగిన డీప్ లెర్నింగ్ కోర్స్ మరియు లైవ్ ప్రాజెక్ట్స్ ముగిసింది. దీనిలో సి. ఎస్. ఇ ఫైనల్ ఇయర్ విద్యార్థులకి విస్తృతంగా డీప్ లెర్నింగ్ అల్గోరిథమ్స్ పై అవగాహనా కల్పించి వివిధ ప్రాజెక్ట్స్ రూపొందిచడం జరిగింది . ఈ సందర్భంగా సి.ఎస్.ఇ విభాగాధిపతి డా.॥ కె.సుజాత మాట్లాడుతూ ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా డీప్ లెర్నింగ్ ఎన్నో సమస్యలను పరిష్కరిస్తూ మనుషులు తీసుకునే నిర్ణయాలు కంప్యూటర్ తీసుకొనే సామర్థ్యం కలిగి ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.వైకుంఠ రావు మాట్లాడుతూ ఈ కోర్స్ వలన విద్యార్థులు లైవ్ ప్రాజెక్టులని రూపొందిచగలిగే సామర్థ్యాన్ని పెంపొందిచుకో గలిగారని తెలియజేసారు . ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ విద్యార్థులకి అభినందనాలు తెలియజేసారు. విద్యార్థులు తమ హర్షం వ్యక్తం చేస్తూ తమ కోసం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించినందుకు కాలేజ్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ అకాడెమిక్స్ డా. పార్వతి, అసోసియేట్ డీన్ కృష్ణ నాగ్ , వివిధ విభాగ అధిపతులు మరియు కళాశాల బృందం పాల్గొన్నారు.

వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి; సర్పంచ్ సింహపురపు

పరవాడ, (విశాఖ సమాచారమ్): వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల కేంద్రమైన పరవాడ సర్పంచ్ సింహపురపు అప్పలనాయుడు బుధవారం గ్రామంలో చేపట్టిన డెంగ్యూ వ్యాధి నివారణ కార్యక్రమంలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో నీరు నిలువ ఉండటం వలన దోమలు ఎక్కువగా పెరిగే అవకాశం ఉందని, ప్రజలందరూ దోమలు పెరగకుండా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇంటి పరిసరాల్లో త్రాగి పదిలేసిన కొబ్బరి బొండాలు, ఖాళీ డబ్బాలు, పాత టైర్లు, వాడని ఎయిర్ కూలర్లు లేకుండా చూసుకోవాలని, నీటి తొట్టెలను నీరు నిలువ ఉండకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈర్వో అచ్యుతరావు, వార్డు మెంబర్ రాజేష్, ఏఎన్ఎం రత్నం, ఆశా కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో చురుగ్గా ఉందని సోదరి హత్య

చెల్లెలు సోషల్ మీడియాలో వీడియోలు పెడుతోందని ఆగ్రహించిన సోదరుడు ఆమెను రోకలిబండతో మోది హత్య చేసిన ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు మండలం రాజీవ్‌నగర్‌లో జరిగింది. రాయి తగిలి చనిపోయిందని నమ్మించే ప్రయత్నం చేయగా గ్రామస్థులకు అనుమానం వచ్చి పోలీసులను పిలవడంతో అసలు విషయం బయట పడింది. సీఐ కరుణాకర్ తెలిపిన వివరాల ప్రకారం రాజీవ్‌నగర్‌కు చెందిన అజ్మీర సింధు(21) అలియాస్ సంధువికి తల్లి, సోదరుడు హరిలాల్ ఉన్నారు. మహబూబాబాద్‌లో ఏఎన్ఎం అప్రెంటిస్ చేస్తున్న సింధు సోషల్ మీడియాలో చురుగ్గా ఉండేవారు. ఇది నచ్చని హరిలాల్ ఆమెతో తరచూ గొడవపడేవాడు. ఇదే విషయమై సోమవారం రాత్రి కూడా ఇద్దరి మధ్య ఘర్షణ జరిగింది. ఈ క్రమంలో హరిలాల్ రోకలిబండ తీసుకొని ఆమె తలపై కొట్టడంతో తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే ఖమ్మం ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు చెప్పారు. మెరుగైన చికిత్స కోసం వరంగల్ తీసుకెళ్తుండగా మృతిచెందారు. మంగళవారం ఉదయం కుటుంబసభ్యులు హడావుడిగా అంత్యక్రియలకు ఏర్పాట్లు చేస్తుండటంతో గ్రామస్థులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు చేరుకొని విచారణ చేపట్టడంతో దాడి విషయం వెలుగులోకి వచ్చింది. అప్పటికే హరిలాల్ పరారయ్యాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ పేర్కొన్నారు.

గడప గడపకు సంక్షేమ ఫలాలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): గడపగడపకు మన ప్రభుత్వము కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 50వార్డు మహాత్ సచివాలయం 1086288 వంశీ నగర్, వాటర్ ట్యాంక్ ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నేడ్ క్యాప్ వైస్చైర్మన్ కె.కె రాజు, 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్‌తో కలిసి పర్యటించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ - ప్రజల సమస్యలు తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి స్కూలకి వెళ్ళే పిల్లల దగ్గర నుండి 60సంవత్సరాలు దాటిన వృద్ధుల వరకు కూడా అందరికి అన్ని రకాలుగా నరత్నాలు ద్వారా మంచి చక్కటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, ఆయనలో ప్రజలకు సేవ చేయాలనే నిజాయితీ, నిబద్ధత, పట్టుదల, కష్టపడి పనిచేసేతత్వాన్ని మన అందరం కూడా ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో మనందరం వై.యస్ జగన్మోహన్ రెడ్డికి అండగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రసూనా రెడ్డి, 50 వార్డు నాయకులు భగతి విజయ్, కృష్ణరావు మాస్టర్, ఎఎన్ఎం రాజు, సనపల నారాయణ స్వామి, సన్యాసి రావు, నారాయణ రావు, త్రినాథ్, సీపాన రాము, సబవరపు శ్రీను, పొన్నాడా అప్పారావు మాస్టర్, శ్రీనివాస్ రాజు, ప్రసన్న, శివాజి, జగదీష్, అప్పారావు, మరియు సీనియర్ నాయకులు పైడి ప్రతాప్, ఏం.సునీల్, అమరేంద్ర, రత్నం, జీఎంసీ అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కశింకోటలో ఓటర్ల ధృవీకరణ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఈరోజు కశింకోట మండలం చింతలపాలెం గ్రామంలో బూత్ నెంబర్ 32 లో ఓటర్ల వెరిఫికేషన్ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి గొంతిని శ్రీనివాసరావు పాల్గొని(బి ఎల్ ఓ) ఫిర్యాదులో ఓట్ల వెరిఫికేషన్ ఎంతవరకు అయిందో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కర్రి దుర్గు నాయుడు. కసింకోట మండల తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి/ గంటా యువసేన కన్వీనర్ జెర్రిపోతుల నూకనాయుడు, గోంతిని నూకరాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు కోన రమణ. వైస్ ప్రెసిడెంట్ బల్ల అప్పలకొండ, తెరపల్లి శ్రీను, జగత మలి నాయుడు, పులిమంతుల గణేష్, తాడేల సూరిబాబు, నారిపిల్లి సన్యాసి రావు. నారిపిల్లి ప్రసాద్ ఖాసీందేవుల నానాజి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఆకాశమే హద్దు

శ్రీహరికోట: ఆకాశమే హద్దుగా ఇస్రో (భారత అంతరిక్ష పరిశోధన సంస్థ) ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకుంటోంది. చంద్రయాన్-3ని విజయ వంతంగా నింగిలోకి ప్రవేశపెట్టిన ఇస్రో పలు కీలక, భారీ ప్రయోగాలు వచ్చే ఏడాదిలోగా పూర్తి చేసేందుకు ప్రణాళికలు రచించింది. కీలకమైన ఆదిత్య-ఎల్1ను ఆగస్టులో ప్రయోగించనుండగా వచ్చే ఏడాదిలో నిసార్, స్పాడెక్స్, మంగళయాన్-2, గగన్‌యాన్ తొలు శుక్రయాన్-1 ప్రయోగం చేపట్టడంపైనా దృష్టి కేంద్రీకరించారు. ఎప్పటికప్పుడు వాణిజ్య ప్రయోగాలు నిర్వహిస్తూనే కీలకమైన వీటి కోసం శాస్త్రవేత్తలు అహరం శ్రమించనున్నారు.

ఆదిత్య-ఎల్1

వచ్చేనెలలో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.378 కోట్లు. ఆదిత్య-ఎల్1 సూర్యుడిని అధ్యయనం చేయడానికి అంతరిక్ష ఆధారిత అబ్జర్వేటరి-క్లాస్ ఇండియన్ సోలార్ మిషన్. అంతరిక్ష నౌకను భూమికి 1.5 మిలియన్ కి.మీ. దూరంలోని సూర్య-భూమి వ్యవస్థలోని లాంగ్రేజియన్ పాయింట్1 (ఎల్1) చుట్టూ హ్యాలో కక్ష్యలో ఉంచడానికి ప్రణాళికలు చేశారు. ఈ కక్ష్యలో ఉంచిన ఉపగ్రహం ఎటువంటి గ్రహణం లేకుండా సూర్యుడిని నిరంతరం వీక్షించే వీలుంది. ఇది సౌర కార్యకలాపాలను నిరంతరం గమనిస్తూ అధిక ప్రయోజనాన్ని అందిస్తుంది. ఆదిత్య-ఎల్1లోని నాలుగు పేలోడ్‌లు నేరుగా సూర్యుడిని వీక్షిస్తాయి. మిగిలిన మూడు పేలోడ్‌లు ఎల్1 పథ్ద కణాలు, క్షేత్రాల అధ్యయనాలు నిర్వహిస్తాయి.

స్పాడెక్స్

2024 మూడో త్రైమాసికంలో ప్రయోగించే వీలున్న ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.124 కోట్లు. స్పాడెక్స్ లేదా స్పేస్ డాకింగ్ ప్రయోగం.. మానవ అంతరిక్ష యానం, అంతరిక్షంలో ఉపగ్రహ సేవలు, ఇతర ప్రాక్సిమ్ కార్యకలాపాలతో అనుపర్తనాల పరిధిలో అర్బిటల్ రెండెజౌస్, డాకింగ్, ఫార్మేషన్ ఫ్లయింగ్, ఇతర సామీప్య కార్యకలాపాలకు సంబంధించిన సాంకేతికతలకు ఇస్రో అభివృద్ధి చేసిన జంట అంతరిక్ష నౌక మిషన్. ఇందులో రెండు ఐఎంఎస్ తరగతి (200 కిలోలు) ఉపగ్రహాలు ఉంటాయి. ఒకటి ఛేజర్, మరోటి టార్గెట్. రెండు అంతరిక్ష నౌకలను కొద్దిగా భిన్నమైన కక్ష్యలోకి చొప్పించనున్నారు.

గగన్‌యాన్

ప్రాజెక్టుకు రూ.9,023 కోట్లు కేటాయించారు.

కీలక ప్రాజెక్టులపై ఇస్రో దృష్టి ముందున్న ఆరు భారీ ప్రయోగాలు 2024లోగా పూర్తిచేసేలా అడుగులు



భారతదేశపు మొట్టమొదటి మానవ అంతరిక్ష యాత్ర గగన్‌యాన్ 2024లో చేపట్టనున్నారు. ముందుగా మానవ రహిత 'జి1 మిషన్' 2023 నాలుగో త్రైమాసికంలో పూర్తిచేయనున్నారు. రెండో మానవ రహిత 'జి2 మిషన్' 2024 రెండో త్రైమాసికంలో చేపట్టనున్నారు. "హెచ్1 మిషన్"గా పిలిచే మానవ అంతరిక్ష యానాన్ని 2024 నాలుగో త్రైమాసికంలో చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

మంగళయాన్-2

2024 రెండో త్రైమాసికంలో ప్రయోగించే ఈ కీలక ప్రాజెక్టుకు రూ.600 కోట్లకు పైగా ఖర్చుకానుంది. మంగళయాన్-2 మార్స్ ఆర్బిటర్ మిషన్ భారతదేశానికి చెందిన రెండో మిషన్. ఇందులో హైపర్ స్పెక్ట్రల్ కెమెరా, హై-రిజల్యూషన్ స్మాల్ క్రామాటిక్ కెమెరా, ప్రారంభ మార్టిన్ క్రస్ట్, ఇటీవలి బసాల్టులు, బౌల్డర్ ఫాల్స్‌ను అర్థం చేసుకోవడానికి రాడార్ ఉంటాయి.

శుక్రయాన్-1

ఈ ప్రయోగానికి రూ.వెయ్యి కోట్ల వరకు అవసరమని ఇస్రో నివేదించింది. శుక్రయాన్-1గా పిలిచే ఇస్రోకు చెందిన వీనస్ మిషన్ 2024 డిసెంబరులో ప్రయోగించేలా ప్రణాళికలు రూపొందించారు. భూమి నుంచి శుక్రుడికి సన్నని లాంచ్ విండోలు ప్రతి 19 నెలలకోసారి మాత్రమే అందుబాటులో ఉంటాయి. లిఫ్ట్‌ఆఫ్‌లో అవసరమైన ఇంధనం మరింత తగ్గించే అవకాశమున్న లాంచ్ విండోలు ప్రతి ఎనిమిది సంవత్సరాలకు ఒకసారి వస్తాయి. ఈ మిషన్ ప్రయోగానికి అవసరమైన అధికారిక అనుమతి కోసం శాస్త్రవేత్తలు ఎదురుచూస్తున్నారు.

నాసా-ఇస్రోల సిసార్

ఈ ఉపగ్రహానికి రూ.12,296 కోట్లు కేటాయించారు. 2024 జనవరిలో ప్రయోగించే వీలుంది. నాసా, ఇస్రోలు సంయుక్తంగా అభివృద్ధి చేస్తున్న లో-ఎర్త్ ఆర్బిట్ అబ్జర్వేటరీ ఇది. షార్ నుంచి ఎల్‌వీఎం-3 వాహకనౌక ద్వారా కక్ష్యలోకి పంపనున్నారు. ఇది 12 రోజుల్లోనే మొత్తం భూగోళాన్ని మ్యాప్ చేస్తుంది. భూకంపాలు, సునామీలు, అగ్నిపర్వతాలు, కొండచరియలు సహా భూపర్యావరణ వ్యవస్థలు, మంచు ద్రవ్యరాశి, వృక్ష సంపద, జీవవైవిధ్యం, సముద్రమట్టం పెరుగుదల, భూగర్భ జలాలు, సహజ ప్రమాదాల్లో మార్పులను అర్థం చేసుకోవడానికి ప్రాదేశికంగా, తాత్కాలికంగా స్థిరమైన డేటాను అందించనుంది. నాసా ఎల్-బ్యాండ్ పేలోడ్‌ను, ఇస్రో ఎస్-బ్యాండ్ సార్ పేలోడ్‌ను సమకూరుస్తాయి.

ల్యాండ్ పూలింగ్ లో భూములు ఇచ్చిన వారికి ఉచితంగా ప్లాట్ల రిజిస్ట్రేషన్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పాపాయపాలెం గ్రామం లోని సంతపాలెంకు చెందిన 75 మంది 2020 సంవత్సరంలో ల్యాండ్ పూలింగ్ లో భూములు ఇచ్చారు. వారికి కోదూరు గ్రామంలో ప్రత్యామ్నాయ స్థలాలు ఇస్తున్నామని ఈ స్థలాల రిజిస్ట్రేషన్ ఉచితంగా చేయిస్తామని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలియజేశారు. అనకాపల్లి మండలం కొండుపాలెం, సంతపాలెం, పాపయ్యపాలెం గ్రామాలలో బుధవారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి అమర్నాథ్ పాల్గొని లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందజేశారు. ప్రతి ఇంటికి వెళ్లి మంజూరైన సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ గ్రామాలలో ముఖ్యంగా రోడ్లు, కాలువలు, విద్యుత్ సమస్యలను స్థానికులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. కొన్ని ప్రాంతాలలో స్పీడ్ బ్రేకర్లు నిర్మించాలని, తాగునీటి సౌకర్యం కల్పించాలని అక్కడి ప్రజలు మంత్రిని అభ్యర్థించారు. అలాగే పాపాయపాలెం అమ్మవారి ఆలయం వద్ద ఉన్న గృహాలకు తాగునీటి సౌకర్యం కల్పించాలని అక్కడి మహిళలు మంత్రి అమర్నాథ్‌ను కోరారు. వెంటనే సంబంధిత అధికారులను పిలిచి ఆ ప్రాంతంలో బోర్వెల్ ఏర్పాటు చేయమని ఆదేశాలు జారీ చేశారు. ఇదే గ్రామంలో అక్కడక్కడ పూర్తిగా రోడ్డు సౌకర్యం లేదన్న విషయం తెలుసుకున్న మంత్రి అమర్నాథ్ రెవెన్యూ అధికారులను పిలిపించి ఆయా ప్రాంతాలలో సర్వే చేసి, ప్రభుత్వ భూమి ఎంత ఉందో నిర్ధారించుకుని రోడ్లు వేయాలని ఆదేశించారు. ఈ గ్రామంలో 18.31 లక్షల రూపాయలతో నాడు నేడు కింద అభివృద్ధి చేసిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు. ఆ పాఠశాలలో చిన్నారులు ముఖ్యమంత్రి అందజేస్తున్న పథకాలను అనర్గళంగా చెప్పడంతో మంత్రి అమర్నాథ్ ఆనందపడి పిల్లలను అభినందించారు. అదేవిధంగా కొంతమంది మంత్రి వద్ద తమ వ్యక్తిగత సమస్యలను

తెలియజేయగా ప్రభుత్వం నుంచి ఏదైనా సహాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు.

అనంతరం అమర్నాథ్ మాట్లాడుతూ గ్రామాలలో గతంలో ఎన్నడూ లేని విధంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు. అలాగేముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి అందజేస్తున్న సంక్షేమ పథకాల వలన రాష్ట్రంలో పేదరికం చాలా వరకు తగ్గిందని ఆయన చెప్పారు. స్వతంత్ర భారత దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి తీసుకోలేని చారిత్రక నిర్ణయాలు తీసుకున్నారని, ఇవి రాష్ట్ర ప్రజల జీవితాలలో ఆనందాన్ని నింపుతున్నాయని అమర్నాథ్ చెప్పారు. అనకాపల్లి ఎంపీపీ గొల్లెటి సూరిబాబు, స్థానిక సర్పంచ్ ఎంపీటీసీలు ప్రజలు పాల్గొన్నారు.

నిరుపేదలకు వివేకానంద సంస్థ వారి ఆధ్వర్యంలో పాదరక్షకులు పంపిణీ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): స్వర్గీయ చోడి పిల్లి. కృష్ణవేణి గారి జ్ఞాపకార్థం వివేకానంద సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్. సీఎంఏ. జహీర్ అహ్మద్ పేదలకు వివేకానంద సంస్థ వారి ఆధ్వర్యంలో పేదలకు Paragon పాదరక్షకులను పంపిణీ చేశారు. అనంతరం అన్న సమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గారు మాట్లాడుతూ వివేకానంద సంస్థ వారు ఎల్లప్పుడూ, నిత్యం అన్నదానం, వస్త్ర దానం నిర్వహిస్తుంటారు. ఈరోజు నిరుపేదలకు పాదరక్షకులు పంపిణీ చేయడం కూడా ఒక గొప్ప సేవా కార్యక్రమం. ఇలాంటి గొప్ప సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న వివేకానంద సంస్థ వారిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో, చోడి పిల్లి. అప్పారావు సంస్థ అధ్యక్షులు అప్పారావు, సభ్యులు నత్తిబాబు, పైడిరాజు, కొండ, ఈశ్వరరావు, దానయ్య, త్రినాథరావు, లక్ష్మణరావు మరియు మహిళా సభ్యులు పాల్గొన్నారు.

నూతన వేతనాల అమలకు సంతకాల సేకరణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ కార్మికులకు సెయిల్ మాదిరిగా వేతనాలు అమలు చేయాలని కోరుతూ ఎస్ఎంఎస్‌బి2 లో సంతకాల సేకరణ చేపట్టారు. కార్యక్రమంలో స్టీల్ ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ విభాగ సిబటియు కార్యదర్శి యు మరిడయ్య,ఆర్గనైజింగ్ సెక్రటరీ డి రాంబాబు, అశోక్ కుమార్, మొల్లి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

2021 న స్టీల్ కార్మికులకు వేతనాలు చెల్లించేందుకు ఎన్ జే సి ఎస్ లో వేతన ఒప్పందం జరిగిందన్నారు. దీని ప్రకారం సెయిల్ కార్మికులకు నూతన వేతనాలు అమలు చేశారని,కానీ విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులకు నూతన వేతనాలు నేటికీ అమలు పరచలేదన్నారు. నూతన వేతనాలు చెల్లించేందుకు 2022 ఫిబ్రవరిలో బోర్డు ఆమోదించిందని ,2022 మే నెలలో ఉక్కు శాఖ మంత్రి అనుమతి కోసం పంపించినప్పటికీ ఇప్పటికీ స్పందన రాలేదన్నారు .కావున కార్మికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తక్షణమే నూతన వేతనాలు చెల్లించేందుకు తగిన ఆదేశాలు ఇవ్వవలసిందిగా కోరుచున్నాము.

మణిపూర్ మరణ హోమాన్ని అపాలి

మణిపూర్ లో జరుగుతున్న మరుణ హోమాన్ని అపాలని డిమాండ్ చేస్తూ స్టీల్ ప్లాంట్ సిబటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా సిబటియు స్టీల్ జోన్ ప్రధాన కార్యదర్శి, సీనియర్ నాయకులు రామస్వామి పాల్గొని మాట్లాడారు. గతంలో గుజరాత్ లో జరిగిన అల్లర్ల మాదిరిగానే మణుపూర్ లో కూడా ఒక తెగ మరొక తెగపై దాడులకు తెగబడుతూ మరణ హోమాన్ని సృష్టిస్తున్నారని అన్నారు. మణిపూర్ లో ఇంతటి దారుణాలు జరుగుతుంటే శరణార్థ శిబిరాల్లో ఆహారాన్ని కూడా ఎత్తుకుపోతుంటే ప్రధాని విదేశీ పర్యటనలు చేసుకుంటున్నారని ఇది దారుణం అన్నారు. అక్కడ కేంద్ర ప్రభుత్వం శాంతి భద్రతలను కాపాడలేని పరిస్థితికి చేరుతుందని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా అక్కడ జరుగుతున్న మరణ హోమంపై కనీసం విచారణ వ్యక్తం చేయకపోవడం దౌర్భాగ్యం అన్నారు. ప్రపంచం వ్యాప్తంగా భారతదేశంలో పరువు పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే నివారణ చర్యలు చేపట్టి మణిపూర్ లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటి ష్ట చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో సిబటియు నాయకులు బి అప్పారావు, మహేష్, వివి రమణ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పరిశీలన

గాజువాక, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 87 వార్డు పరిధి వడ్లపూడి నిర్వాశిత కాలనీ వడ్లపూడి పెట్రోల్ బంక్ వెనుక నూతనంగా వేస్తున్న సీసీ రోడ్డు పనులు బుధవారం స్థానిక కార్పొరేటర్ బోండా జగన్నాథం (జగన్) పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత తప్పనిసరిగా పాటించాలని వారికి సూచించారు.ఈ కార్యక్రమం లో విజయ రామరాజు, డీవీ అప్పారావు, దానయ్య, క్రిష్ణ, ఏటీయస్ మూర్తి గారువర్క్ ఇన్స్పెక్టర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

విపక్షాల అవిశ్వాస తీర్మానాన్ని ఆమోదించిన లోక్ సభ స్పీకర్

కేంద్ర ప్రభుత్వంపై లోక్ సభలో విపక్ష కూటమి ఇండియా అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశ పెట్టిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ సమర్పించిన ఈ తీర్మానానికి లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా ఆమోదం తెలిపారు. మరోవైపు ఇండియా కూటమిలో లేని బీఆర్ఎస్ కూడా అవిశ్వాస తీర్మానం నోటీసును ఇచ్చింది. తీర్మానాన్ని స్వీకరించిన స్పీకర్.. అవిశ్వాస తీర్మానంపై చర్చ కోసం తగిన తేదీని నిర్ణయించేందుకు అన్ని పార్టీల నేతలతో చర్చిస్తానని తెలిపారు. తీర్మానంపై చర్చించే తేదీని సభ్యులందరికీ తెలియజేస్తానని చెప్పారు. మరోవైపు మణిపూర్ అంశంపై పార్లమెంటు ఉభయ సభలకు తీవ్ర అంతరాయం కలుగుతూనే ఉంది. ఈ అంశంపై ప్రధాని మోదీ ప్రకటన చేయాలని విపక్షాలు పట్టుబడుతున్నాయి.

ఓటర్ సర్వే చేయని బిఎల్ఓలపై చర్యలు తీసుకోవాలి : మంత్రి అయ్యన్న

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): ఓటర్ సర్వే చేయని బిఎల్ఓలపై చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు బుధవారం అనకాపల్లి డిఆర్ఓకు ఫిర్యాదు చేశారు. తెలుగుదేశం నాయకులతో కలిసి వెళ్లి జూలై 21 నుండి ఓటర్ సర్వే మొదలైన నేటికీ కొంతమంది బిఎల్ఓలు బూత్‌లకు వెళ్లి ఓటర్ సర్వే చేయడం లేదని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అయ్యన్న మాట్లాడుతూ జూలై 21 నుండి ఓటర్ సర్వే మొదలైన నేటికీ కొన్ని బూతుల్లో ఓటర్ సర్వేకు బిఎల్ రాకపోవడంపై ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా కొంతమంది బిఎల్ఓలు నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని, కొంతమంది ట్యాబ్‌లలో నమోదు చేయకుండా మాన్యువల్‌గా నమోదు చేస్తున్నారన్నారు. కొంతమంది బిఎల్ఓలు రోజుకు 3, 5 ,10, 20 ఓట్లు సర్వే చేస్తున్నారని, ఇలాగైతే ఎప్పటికీ అవుతుందని వీరందరికీ సరైన గైడెన్స్ ఇచ్చి ఆగస్టు నాటికి సర్వే పూర్తి చేసే విధంగా చూడాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా సెక్రటరీ లాలం కాశినాయుడు, మల్ల సురేంద్ర, మాకవరపాలెం మండలం పార్టీ ప్రెసిడెంట్ ఆర్‌వై.పాత్రుడు, సీనియర్ నాయకులు అల్లు స్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

2024 జాతీయ బాలల పురస్కారాలకు ఆహ్వానం



విజయనగరం: జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సూచనల మేరకు ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాలల పురస్కారాల - 2024 కోసం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము నుంచి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు బుధవారం ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.వివిధ రంగాలలో ప్రత్యేక ప్రతిభ కనబర్చిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన 18 సంవత్సరాల లోపు బాలికలు,బాలురు నుండి దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. ప్రధానంగా క్రీడలు, సామాజిక సేవా రంగం, ధైర్య సాహసాలు,నూతన ఆవిష్కరణలు, పర్యావరణ పరిరక్షణ , సాంస్కృతిక సంప్రదాయాలు, శాస్త్రీయ మరియు సాంకేతిక విజ్ఞానాలు తదితర రంగాలలో ప్రతిభ కనబర్చిన బాలలు ఆగస్టు 31 లోగ http://awards.gov.in వెబ్ సైట్ ఆన్ లైన్ ద్వారా బాలల నుండి దరఖాస్తులను ఆహ్వానించడం జరుగుతుందని తెలిపారు.ఈ అంశంపై అన్ని జిల్లా కలెక్టర్ల ద్వారా విస్తృతంగా ప్రచారం చేస్తున్నట్లు చెప్పారు.

బుద్దా నాగజగదీష్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి అయ్యన్న

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): అనకాపల్లిలో బుధవారం మాజీ ఎమ్మెల్సీ, అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బుద్ధ నాగజగదీష్ పుట్టినరోజు సందర్భంగా మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు నాగజగదీష్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద్ సత్యనారాయణ, మాడుగుల మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, జిల్లా తెలుగుదేశం పార్టీ జనరల్ సెక్రెటరీ లాలం కాశినాయుడు, మల్ల సురేంద్ర, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరాశ్రయుల ఆకలి తీర్చడమే హెల్ప్ ఫర్ పూర్ పీపుల్స్ ఆశయం

వ్యవస్థాపకులు శివ

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): నిరాశ్రయుల ఆకలి తీర్చడమే హెల్ప్ ఫర్ పూర్ పీపుల్స్ ఆశయమని ట్రస్ట్ వ్యవస్థాపకులు కె.శివ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరాశ్రయుల ఆకలి తీర్చడం, పేదవారికి వస్త్రాలు, వారి కడుపు నింపడం, పేద పిల్లల చదువులకి సంబంధించిన సహాయం, అనాధ పిల్లలకు బట్టలు పంపిణీ, ఎవరూ లేని అనాధ మరణాలకు దహన సంస్కారాలు చేయడం, వృద్ధులకు సహాయం చేయడం ఈ ట్రస్ట్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. అయితే ఈ ట్రస్ట్ ద్వారా ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడానికి తమ వంతు సహాయసహకారాలు అందించాని కోరారు. దాతలు స్పందించి సహాయం చేయదలచిన వారు 9133033046 నెంబరుకు ఫోన్‌పే, పేటియం, గోగుల్ పే రూపంలో సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.

జగన్ పాలనలో భారీగా బాలికలు, మహిళల మిస్సింగ్ కేసులు నమోదు- కేంద్ర హోంశాఖ వెల్లడి

ఢిల్లీ: ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో భారీగా బాలికలు, మహిళలు మిస్సింగ్ కేసులు నమోదైనట్లు పార్లమెంటు సాక్షిగా కేంద్ర హోంశాఖ వెల్లడించింది. ఏపీలో భారీగా బాలికలు, మహిళల మిస్సింగ్ కేసులు నమోదు. ప్రతి ఏడాది వేల సంఖ్యలో ఏపీలో బాలికలు, మహిళల మిస్సింగ్ కేసులు నమోదు అయ్యాయని, ఏపీతో పాటు తెలంగాణలోనూ పెద్ద సంఖ్యలో బాలికలు, మహిళల మిస్సింగ్ కేసులు నమోదయ్యాయి. 18 ఏళ్ల లోపు బాలికలు, 18 ఏళ్లు దాటిన మహిళల మిస్సింగ్ కేసులకు సంబంధించి వివరాలను కేంద్ర హోంశాఖ వెల్లడించింది.

"2019 నుంచి 2021 వరకు మూడు ఏళ్లలో ఏపీలో మొత్తం 7928 బాలికలు, 22278 మహిళలు మిస్సింగ్ కేసులు నమోదు. 2019లో ఏపీ నుంచి 2186 బాలికలు, 6252 మహిళల మిస్సింగ్ కేసులు. 2020లో ఏపీ నుండి 2374, బాలికలు 7057 మంది మహిళల మిస్సింగ్ కేసులు. 2021లో ఏపీ నుంచి 3358 బాలికలు, 8969 మంది మహిళల మిస్సింగ్ కేసులు. 2019 నుంచి 2021 వరకు మూడు ఏళ్లలో తెలంగాణలో మొత్తం 8066 మంది బాలికలు, 34495 మహిళలు మిస్సింగ్ నమోదు. 2019లో తెలంగాణ నుంచి 2849 మంది బాలికలు, 10744 మహిళల మిస్సింగ్ కేసులు నమోదు. 2020లో తెలంగాణలో 2232 మంది బాలికలు, 10917 మంది మహిళల మిస్సింగ్ కేసులు నమోదు. 2021లో తెలంగాణ లో 2994 మంది బాలికలు, 12834 మంది మహిళల మిస్సింగ్ కేసులు నమోదు.'' అయ్యాయని పార్లమెంట్‌లో కేంద్ర హోంశాఖ పేర్కొంది.

కార్యకర్త స్థాయి నుండి ఎమ్మెల్సీ స్థాయికి ఎదిగిన నాయకుడు బుద్ధ



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి సామాన్య కార్యకర్తగా పనిచేసి ఎమ్మెల్సీ వరకు ఎదిగిన నాయకుడు పార్టీ జిల్లా అధ్యక్షుడు పార్టీ జిల్లా బుద్ధ నాగ జగదీశ్వరరావు అని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు చింతకాయల అయ్యన్నపాత్రుడు కొనియాడారు. మాజీ ఎమ్మెల్సీబుద్ధ నాగ జగదీశ్వరరావు జన్మదిన వేడుకలు స్థానిక రింగ్ రోడ్డు లోనున్న పెంట కోట కన్వెన్షన్ లో బుధవారం పార్టీ నాయకులు కార్యకర్తలు సమక్షంలో ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు పాల్గొని నాగ జగదీష్ పూలమాలవేసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగ అయ్యన్న మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ జిల్లా సమస్యలపై స్పందిస్తూ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలను పాటిస్తూ మంచి నాయకత్వంతో ముందుకు వెళుతున్న నాగ జగదీష్ పార్టీలో మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా జన్మదిన కేకును కట్ చేయించి అయ్యన్న జగదీష్ కు తినిపించారు. మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మాట్లాడుతూ నాగ జగదీష్ కార్యదక్షత ను గుర్తించి పార్టీ అధినేత చంద్రబాబు జిల్లా అధ్యక్ష పదవిని ఇచ్చారన్నారు. విశాఖ శాసనసభ్యులు పైతకం శెట్టి గణబాబు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేసే వ్యక్తి నాగ జగదీష్ అని అన్నారు. జిల్లా అధ్యక్షునిగా నాగ జగదీష్ నేతృత్వంలో వచ్చే ఎన్నికలలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో తెలుగుదేశం విజయ దుందుభి మోగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యుడు పప్పల చలపతిరావు, ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, మాడుగుల, ఎలమంచిలి ఇన్చార్జ్ లు పి వి జి కుమార్, ప్రగడ నాగేశ్వరరావు గవిరెడ్డి రామానాయుడు, పైలా ప్రసాదరావు డాక్టర్ కే కే పీ ఏ నారాయణరావు బొలిశెట్టి శ్రీనివాసరావు మల్ల సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి వారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

కాకినాడ, (విశాఖ సమాచారమ్): భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్ఎస్ఆర్)-2024 కార్యకలాపాల్లో భాగంగా బీఎల్వోలతో ఈ నెల 21వ తేదీన ప్రారంభమైన ఇంటింటి సర్వే జిల్లాలో విజయవంతంగా సాగుతోందని ఈ నేపథ్యంలో ప్రతి వారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నియోజకవర్గం, జిల్లాస్థాయిలో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ కోర్టు హాల్‌లో జాయింట్ కలెక్టర్ ఇలక్కియ, డీఆర్‌వో కె.శ్రీధర్‌రెడ్డితో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఇలక్కియ మాట్లాడుతూ ఇంటింటి సర్వేలో వాలంటీర్లు పాల్గొనకుండా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని, నిబంధనలు ఉల్లంఘించే బీఎల్వోలపై చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. 2024, జనవరి 1 నాటికి 18 ఏళ్లు నిండిన వారు ఓటరుగా నమోదుకు అర్హులని వివరించారు. ఫారం 6, ఫారం 7, ఫారం 8లు బీఎల్వోలు, తహసీల్దార్ కార్యాలయాల్లో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీలు బూత్ స్థాయి ఏజెంట్ (బీఎల్ఏ)ల నియామకాన్ని పూర్తిచేయాలని కోరారు. ఇంటింటి సర్వేకు సంబంధించిన వివరాలను ప్రతి వారం జరిగే సమావేశాల్లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించడం జరుగుతుందని, ఏవైనా సందేహాలున్నా నివృత్తి చేయనున్నట్లు జాయింట్ కలెక్టర్ ఇలక్కియ తెలిపారు. సమావేశంలో ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ఎం.జగన్నాథంతో పాటు ఆర్.వెంకటేశ్వర రావు (వైఎస్ఆర్ కాంగ్రెస్), జి.సాయిబాబు (తెలుగుదేశం), కె.పోతురాజు (కాంగ్రెస్), ఎస్.అప్పారావు (బీఎస్పీ), ఎం.రాజశేఖర్ (సీపీఎం), ఎస్.శివ(ఆమ్ ఆద్మీ పార్టీ) తదితరులు హాజరయ్యారు.

గుర్లలో కృషి విజ్ఞాన కేంద్రం

విజయనగరం: గుర్ల మండలం ఎస్ఎస్ఆర్ పేటలో కృషి విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు జిల్లా వ్యవసాయ సలహా మండలి సూత్రప్రాయంగా నిర్ణయించింది. జిల్లాలో వర్షాలు విస్తృతంగా పడుతున్నాయని, వాతావరణ పరిస్థితి ఖరీఫ్‌కు అనుకూలంగా మారినందున, అవసరమైన ఎరువులను సిద్ధం చేయాలని కోరింది. అలాగే జిల్లాలో అర్హత ఉన్న కౌలుదారులందరికీ గుర్తింపు కార్డులను మంజూరు చేసి, సహకార బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించాలని నిర్ణయించింది. జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం ఛైర్మన్ గేదెల వెంకటేశ్వర్రావు అధ్యక్షతన, బుధవారం కలెక్టరేట్‌లో జరిగింది. వ్యవసాయం, ఉద్యాన, పశు సంవర్ధక, నీటిపారుదల శాఖలకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.

జిల్లాకు మంజూరైన కృషి విజ్ఞాన కేంద్రాన్ని ఎస్ఎస్ఆర్ పేటలో ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు చేసినట్లు అధికారులు తెలిపారు. కె.పి.కె ఏర్పాటుకు ఈ ప్రాంతం అనుకూలంగా ఉంటుందని జెడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. సరిపడా భూమి అందుబాటులో లేని పక్షంలో, చీపురుపల్లి మండలంలో ఏర్పాటు చేయాలని జెడ్‌పి ఛైర్మన్ సూచించారు. వర్షాలు సంవృద్ధిగా పడుతున్నాయని, ఖరీఫ్‌కు వాతావరణం అనుకూలంగా ఉందని అన్నారు. ఇప్పటికే తగినన్ని విత్తనాలను సరఫరా చేయడం జరిగిందని, ఉబాలు మొదలవ్వడంతో, ఎరువులను సిద్ధం చేయాలని, రైతులు ఇబ్బంది పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో రాగి పంటకు విస్తృత ప్రచారం కల్పించాలని జెడ్‌పి ఛైర్మన్ కోరారు. పశు బీమా పథకాన్ని అర్హత ఉన్న రైతులకు వర్తింపజేయాలని కోరారు. నీటిపారుదల శాఖాధికారుల అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా గండ్లు పడితే పూడ్చేందుకు తగిన ఏర్పాట్లను సిద్ధం చేయాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ, అన్‌లైన్ ద్వారా ఇకపైనే చేసుకొనే అవకాశం ఉండని, విస్తృత ప్రచారం చేయడం ద్వారా ఈ విషయాన్ని రైతులకు తెలియజేయాలని సూచించారు. ఇకపైనే చేయించుకొనేందుకు ఈ నెలాఖరు వరకు సమయం ఉండని, ఇదే చివరి అవకాశమని చెప్పారు. ఇకపైనే చేయించుకున్నవారికి మాత్రమే ఏపిం కిసాన్ వర్తిస్తుందని స్పష్టం చేశారు. చిరుధాన్యాల సాగును పెంచాలని, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటును ప్రోత్సహించాలని సూచించారు.

వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ వెంకటేశ్వర్రావు మాట్లాడుతూ, ఏ రకమైన ధాన్యాన్నయినా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్న భరోసా రైతులకు కల్పించాలని సూచించారు. భూసార పరీక్షలను నిర్వహించి, ఆయా భూములకు తగిన ఎరువులను సూచించాలని కోరారు. కొన్నిచోట్ల అవసరం లేకున్నా, అదనంగా ఎరువులను వినియోగించడం జరుగుతోందని చెప్పారు. ఖరీఫ్‌లో మొక్కజొన్న వేసినప్పుడు, నీరు నిలువ ఉన్నచోట పంట రంగుమారి, సమన్య పస్తోందని చెప్పారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు దీనికి తగిన పరిష్కారాన్ని రైతులకు తెలియజేయాలని కోరారు.

వ్యవసాయశాఖ జాబెంతాను, జిల్లా వ్యవసాయాధికారి తారకరామారావు వివరించారు. జిల్లాలో 50 శాతం సబ్సిడీపై రాగి విత్తనాలను సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. రైతుల్లో అవగాహన కల్పించేందుకు జిల్లాలో ఎంపిక చేసిన 115 ఎరువుల షాపుల్లో ఏపిం కిసాన్ సంవృద్ధి కేంద్రాలను గురువారం ప్రధానమంత్రి ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు.

చిరుధాన్యాల సాగు పద్ధతులు, ఉపయోగాలపై వ్యవసాయ శాఖ ప్రచురించిన పుస్తకాలను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. సమావేశంలో వ్యవసాయ సలహా మండలి సభ్యులు వాసుదేవరావు, వెంకటేశ్వర్రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం పటిష్ట అమలుకు కృషి

కాకినాడ, (విశాఖ సమాచారమ్): కాకినాడ జిల్లాలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ (పీసీ, పీఎన్‌డీటీ) చట్టం పటిష్టంగా అమలయ్యేలా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని డీఎంహెచ్‌వో డా. ఆర్.రమేష్ సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో లింగ నిర్ధారణ నిషేధ చట్టం-1994 అమలుపై జిల్లాస్థాయి మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ, సలహా కమిటీ సమావేశంలో పాటు ఏఆర్‌టీ, సరోగసీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ కార్యదర్శి, సభ్య కన్వీనర్, డీఎంహెచ్‌వో డా. రమేష్ మాట్లాడుతూ 2022, ఏప్రిల్ నుంచి 2023, మార్చి వరకు మొత్తం 85 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించామని, 2023 ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు 34 డెకాయ్ ఆపరేషన్లు చేపట్టినట్లు తెలిపారు. ఇకపైనా ఇదే తరహాలో స్కానింగ్ కేంద్రాల్లో డివిజనల్ స్థాయి ప్రోగ్రామ్ అధికారులు ఆకస్మిక తనిఖీలు, డెకాయ్ ఆపరేషన్లు చేపట్టాలని సూచించారు. చట్టంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు గుర్తించిన స్థలాల్లో హోర్డింగ్‌లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. చట్టంపై అవగాహన కల్పించేందుకు సోషల్ మీడియాను కూడా ఉపయోగించుకోవచ్చన్నారు. చట్టం ఉల్లంఘనలపై సమాచారాన్ని తెలియజేసేందుకు టోల్ ఫ్రీ నెంబరు 1800-425-3365 అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. గత కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు అయిదు కొత్త రిజిస్ట్రేషన్లు, రెండు రెన్యువల్, మూడు చిరునామా మార్పులు/మేషిన్/ క్లోజర్ అనుమతులకు సంబంధించిన దరఖాస్తులను ఆమోదించి, అనుమతులకు ప్రొసీడింగ్స్ జారీచేసినట్లు తెలిపారు. ప్రస్తుత సమావేశంలో జిల్లాలో కొత్తగా స్కానింగ్ సెంటర్లు ఏర్పాటు చేసేందుకు అందిన ఒక దరఖాస్తుతో పాటు చిరునామా మార్పులు/మేషిన్/ క్లోజర్ అనుమతులకు సంబంధించి అందిన మూడు దరఖాస్తులను కమిటీ పరిశీలించి ఆమోదం తెలపనున్నట్లు డీఎంహెచ్‌వో రమేష్ వివరించారు. కమిటీ సమావేశపు అంశాలను జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియకు డిఎంహెచ్ఓ డా. రమేష్ నివేదించారు. సమావేశంలో డీసీహెచ్ఎస్ పి.విష్ణు వర్ధిని, డీఐవో డా. ఇప్రభాకర్, జిజీహెచ్ ఆర్ఎంవో డా. అనిత, డెమో సీహెచ్ఎస్పీ ప్రసాదరాజు, వివిధ విభాగాల వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఓట్ల తనిఖీపై ముందే సమాచారం ఇవ్వాలి

విజయనగరం: కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో నిర్వహిస్తున్న ఓటర్ల ఇంటింటి తనిఖీ కార్యక్రమం మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఇ.ఆర్.ఓలను ఆదేశించారు. బూత్ స్థాయి అధికారులు తమకు నిర్దేశించిన మేరకు ప్రతిరోజూ ఆయా ఇళ్ల సందర్శనను పూర్తిచేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఓటర్ల సమాచారం కోసం ఇళ్లకు వెళ్లడానికి ఒకరోజు ముందుగానే వారికి ఆయా ఇళ్ల తనిఖీకి వస్తున్న సమాచారం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ స్పష్టంచేశారు. ఓటర్ల తనిఖీ కార్యక్రమంలో రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్లను కూడా భాగస్వాములను చేస్తున్నందున వారితో సమన్వయం చేసుకొని ఆయా వార్డుల్లో తనిఖీలు చేపట్టేటపుడు సంబంధిత షెడ్యూలును రాజకీయ పార్టీల ఏజెంట్లకు ముందుగా తెలియజేయాలన్నారు. జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు, ఎన్నికల అధికారులతో ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ బుధవారం తన ఛాంబరులో సమీక్షించారు. బూత్ స్థాయి అధికారి ప్రతిరోజూ ఎన్ని గృహాలను సందర్శించినదీ రోజువారీగా సమాచారం సేకరించాలన్నారు. గృహాల సందర్శనలో బి.ఎల్.ఓ.లతో పాటు రాజకీయ పార్టీల ఏజెంట్లు కూడా హాజరు కావాలని కోరారు. సమావేశంలో టిడిపి తరపున ఐ.వి.పి.రాజు, వై.ఎస్.ఆర్.సి.పి. ప్రతినిధి రొంగలి పోతన, కాంగ్రెస్ ప్రతినిధి సతీష్, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి ఎం.గణపతి రావు, ఆర్.డి.ఓ. ఎం.వి.సూర్యకళ, డిప్యూటీ కలెక్టర్‌లు సూర్యనారాయణ, సుదర్శన దొర, సూకరాజు, పద్మలత, ఎన్నికల సూపరింటెండెంట్ దేవప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన

విజయనగరం: జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి బుధవారం మెంటాడ, గజపతి నగరం మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. మెంటాడలో అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసారు. బరువు తక్కువ పిల్లలు ఎంత మంది ఉన్నారని తనిఖీ చేసారు. వీరిని ఎన్.ఆర్.సికి పంపాలని సిబ్బందికి సూచించారు. వీరికి ఎలాంటి ఆహారాన్ని ఇవ్వాలనే విషయాలపై తల్లులకు అవగాహన కలిగించాలన్నారు. 5 ఏళ్ళ లోపే పిల్లలకు ఫిసికల్గా, మెంటల్గా ఎదుగుదల ఉంటుందని, ఈ వయస్సు లోనే జాగ్రత్తలు తీసుకోవాలని, తగు ఆహారాన్ని క్రమం తప్పకుండా అందించాలని తెలిపారు. ఫ్యామిలీ ఫిజిషియన్ బృందం అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి బరువు తక్కువ ఉన్నవారిని తనిఖీ చేయాలనీ, వైద్య ధికారిని ఆదేశించారు. అనంతరం పిల్లలతో మాట్లాడారు. గర్భిణీలకు రక్త పరీక్షలు నిర్వహిస్తున్నదీ లేనిదీ ఆరా తీసారు. స్టాక్ రూమ్‌లో ఉన్న గుడ్డు, పాలు ఇతర సామగ్రిని తనిఖీ చేసారు.

అనంతరం కె.జి.బి.వి పాఠశాలను సందర్శించారు. నాడు నేడు పనులను, టాయిలెట్స్‌ను, కిచెన్ మెనూ తనిఖీ చేసారు. పప్పు అన్నం రుచి చూసారు. డ్రాప్ ఔట్స్ ఎంత మందిని జాయిన్ చేసారని ఎం.ఈ.ఓను ప్రశ్నించారు. 10వ తరగతి క్లాసు రూమ్‌ను సందర్శించి పిల్లలతో లెక్కలు చేయించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, శత శాతం పాస్ అయ్యేలా చూడాలని జేసి పారు. డ్రాప్ ఔట్స్‌కు కిట్లను అందజేశారు.

మండల రెవిన్యూ అధికారి కార్యాలయాన్ని తనిఖీ చేసి రీ-సర్వే ప్రక్రియపై ఆరా తీసారు. ఎన్ని మ్యుటేషన్స్ చేసారని, ఎన్ని పెండింగ్ ఉన్నాయని అడిగారు. వేగంగా అప్లోడ్ చేయాలని సూచించారు.

జయతి ఆర్.బి.కెను సందర్శించారు. విత్తనాలు, ఎరువులు సరఫరా సక్రమంగా జరగాలని సూచించారు. కౌలు రైతులకు రుణ సౌకర్యం కలిగిస్తున్నదీ లేనిదీ అడిగారు. సచివాలయ సిబ్బందితో మాట్లాడారు. ఆర్.బి.కె. వేల్పేస్ సెంటర్ల నిర్మాణాల పురోగతిపై ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ను ప్రశ్నించారు. సచివాలయ పరిధిలో ఎంత మంది గర్భిణీలు ఉన్నారు, వారందరికి హెచ్ బి పరీక్షలు నిర్వహిస్తున్నారా అని ఎ.ఎన్.ఎంను ప్రశ్నించారు. గర్భిణీలకు ఐరన్, ఫోలిక్ ఆసిడ్ మాత్రలు పంపిణీ చేస్తున్నదీ లేనిదీ, వారు సక్రమంగా వినియోగిస్తున్నదీ లేనిదీ వెల్ఫేర్ అసిస్టెంట్ తనిఖీ చేయాలనీ సూచించారు. సఖి గ్రూప్ సమావేశాలు ఎలా జరుగుతున్నాయి, ఏమేమి చర్చిస్తున్నారని మహిళా పోలీసును అడిగారు. అనంతరం వాలంటీర్ల బయో మెట్రిక్ హాజరును తనిఖీ చేసారు.

కలెక్టర్ వెంట బొబ్బిలి ఆర్.డి.ఓ శేషశైలజ, మెంటాడ తహసీల్దార్ రామకృష్ణ, ఎం.పి.డి.ఓ త్రివిక్రమ రావు, సచివాలయాల సమన్వయ కర్త నిర్మలా దేవి, హౌసింగ్ డి.ఈలు పాల్గొన్నారు.

గజపతి నగరంలో :

గజపతినగరం మండలంలో గంగచోల్లపెంటలో జిల్లా పరిషత్ హై స్కూల్‌లో జరుగుతున్న నాడు నేడు పనులను తనిఖీ చేసారు. వాలంటీర్ సర్వే యాప్‌లో నమోదైన డ్రాప్ ఔట్ల నందరిని జాయిన్ చేసారా అని ఎం.ఈ.ఓ ను ప్రశ్నించారు. 10వ తరగతి క్లాసు రూమ్‌ను సందర్శించి పిల్లలతో హిందీ పాఠాన్ని చదివించి అర్థాన్ని చెప్పమన్నారు. డ్రాప్ అవుట్ అయ్యి రీజాయిన్ అయిన విద్యార్థులకు కిట్లను అందజేశారు. చదువులో వెనుకబడిన వారికి రెమేడియల్ తరగతులు చెప్పన్నారా అని ప్రశ్నించారు.

పురిటిపెంటలో నిర్మాణం పూర్తైన సచివాలయ భవనాన్ని సందర్శించారు. చిన్న చిన్న పనులను వేగంగా పూర్తి చేసి ప్రారంభించాలని, వెంటనే హ్యాండ్ ఓవర్ చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. సచివాలయానికి ప్రహరీ గోడ లేదని గ్రామస్తులు అడుగగా ప్రతిపాదనలు పంపాలని ఎం.పి.డి.ఓకు సూచించారు.ఆర్.బి.కె భవనం నిర్మాణం ఎంతవరకు వచ్చిందని ప్రశ్నించగా లింటల్ స్థాయిలో ఉందని ఎం.పి.డి.ఓ చెప్పగా త్వరగా పూర్తి చేయించాలన్నారు.

అనంతరం ఎం.ఆర్.ఓ కార్యాలయాన్ని సందర్శించి తహసీల్దార్ అరుణ కుమారితో, సిబ్బంది తో మాట్లాడి రీ సర్వే పై ఆరా తీసారు. వి.ఆర్.ఓ లాగిన్‌లో ఉన్నవి వెంటనే తహసీల్దార్ లాగిన్‌కు పంపాలని సూచించారు. సురకి, గడప గడపకు జరుగుతున్న తీరుపై ఎం.పి.డి.ఓను ప్రశ్నించారు. గడప గడపకు పనుల బిల్లులను వెంటనే అప్లోడ్ చేయాలనీ సూచించారు. ఆగష్టు మొదటి వారంలోగా ప్రయారిటీ భవనాలన్నిటినీ పూర్తి చేయాలనీ సూచించారు.

పార్టీల నాయకులతో

జాయింట్ కలెక్టర్ సమావేశం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఈ నెల 21వ తేది నుండి ప్రారంభమైన డోర్ టూ డోర్ ఓటరు నమోదు ధృవీకరణ కార్యక్రమం జరుగుతున్న నేపథ్యంలో ప్రతి బుధవారం పొలిటికల్ పార్టీలతో సమావేశాన్ని నిర్వహించాలని ఎన్నికల కమిషన్ వారి ఆదేశల మేరకు బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో డోర్ టూ డోర్ ఓటరు నమోదు వెరిఫికేషన్ పక్కాగా చేయాలన్నారు. వేరే ప్రాంతాలకు వలస వెళ్లిన వారి నుండి ఫారం-8 తీసుకోవాలని అన్నారు. ఇందుకు అన్ని పార్టీల వారు తగు చర్యలు తీసుకోవాలని మరియు బూత్ లెవెల్ అధికారులతో పాటు అన్ని పార్టీల BLAలు కలసి క్షేత్ర పరిశీలనకు హాజరు కావాలని జాయింట్ కలెక్టర్ కోరారు.

వర్షాలతో ఉక్కిరిబిక్కిరవుతున్న మహబూబ్‌నగర్ జిల్లాలో షాకింగ్ ఘటన

గ్రామసమీపంలో మొసళ్ల గుంపు

భారీ వర్షాల కారణంగా విషసర్పాలు, హానికర ప్రాణులు ఇళ్లల్లోకి ప్రవేశిస్తున్నాయి. దీంతో పలు చోట్ల ప్రజలు భయాందోళనకు గురవుతున్న పరిస్థితులు నెలకొన్నాయి. తాజాగా ఇలాంటి ఘటనే మహబూబ్‌నగర్ జిల్లాలో చోటుచేసుకుంది.

తెలంగాణలో వర్షాలు దంచికొడుతున్నాయి. గత కొద్ది రోజులుగా ఎడతెరిపి లేకుండా వానలు కురుస్తున్నాయి. దీంతో నదులు, చెరువులు, కాలువలు, వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. కొన్ని చోట్ల చెరువులు, ఊళ్లు ఏకమైపోయాయి. అంతలా వరుణుడు రాష్ట్రంపై ప్రతాపం చూపిస్తున్నాడు. ఇప్పటికే నదులు, చెరువులు పొంగి ప్రవహిస్తుంటే ఈ ప్రభావం మరిన్ని రోజులు కొనసాగే అవకాశం ఉండని వాతావరణ శాఖ హెచ్చరించింది. అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని సూచించింది. భారీ వర్షాల కారణంగా విషసర్పాలు, హానికర ప్రాణులు ఇళ్లల్లోకి ప్రవేశిస్తున్నాయి. దీంతో పలు చోట్ల ప్రజలు భయాందోళనలకు గురవుతున్న పరిస్థితులు నెలకొన్నాయి. తాజాగా ఇలాంటి ఘటనే మహబూబ్‌నగర్ జిల్లాలో చోటుచేసుకుంది.

మామూలుగా మొసళ్లను చూస్తూనే హడలెత్తిపోతాం. అలాంటిది ఒకటి కాదు రెండు కాదు ఏకంగా పదుల సంఖ్యలో మొసళ్లు ఓ గ్రామ సమీపాన తిష్టవేశాయి. దీంతో గ్రామస్తులు భయాందోళనలకు గురవుతున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా మక్తల్ మండలం పసుపుల గ్రామానికి సమీపంలో ఈ మొసళ్లు కనిపించాయి. ఈ గ్రామం కృష్ణానది పరివాహక ప్రాంతాన్ని ఆనుకుని ఉంటుంది. దీంతో కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు నది ఉధృతంగా ప్రవహిస్తోంది. ఈ వరదల్లో అవి గ్రామం సమీపంలోని వాగులోకి కొట్టుకొచ్చాయని భావిస్తున్నారు. మొసళ్ల గుంపును చూసిన గ్రామస్తులు దడతో వణికిపోయారు. అనంతరం గ్రామస్తులంతా ఏకమై మొసళ్ల గుంపును బెదరకొట్టి నదిలోకి పంపించారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలను గ్రామస్తులు తమ మొబైల్లతో రికార్డు చేసి సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఆ వీడియోలు కాస్తా వైరల్‌గా మారాయి. ప్రస్తుతం ఈ దృశ్యాలు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. మొసళ్లతో జాగ్రత్త అంటూ గ్రామస్తులకు నెటిజన్లు సూచిస్తున్నారు. ఏదేమైనా ఇటువంటి సమయాల్లో నదీ ప్రాంతాలకూ, చెరువుల దగ్గరకు వెళ్లక పోవడమే మంచిదని అభిప్రాయపడుతున్నారు.

'సాహితీ ఫార్మా' మృతుల కుటుంబాలను ఆదుకున్న ప్రభుత్వం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): సుమారు రెండు నెలల కిందట అచ్యుతాపురం ఫార్మాసిటీలోని సాహితీ ఫార్మా కంపెనీలో జరిగిన ఘోర ప్రమాదంలో మృతుల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంది. ఈ ప్రమాదంలో కంపెనీలో పనిచేస్తున్న ఆరుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. వెంటనే ప్రభుత్వం స్పందించి మృతుల కుటుంబాలకు 25 లక్షల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం ప్రకటించి సంగతి తెలిసిందే. ఈ మొత్తాన్ని రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, ఎలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబు రాజు స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం ఒక్కొక్క కుటుంబానికి 25 లక్షల రూపాయలు చొప్పున చెక్కులు అందించారు.

ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ సాహితీ ఫార్మాలో జరిగిన ఘటన అత్యంత దురదృష్టకరమని అవేదన వ్యక్తం చేశారు. ఘటన గురించి తెలిసిన వెంటనే తాను విజయవాడ నుంచి హుటాహుటిన విశాఖ చేరుకున్నానని, క్షతగాత్రులను చూసిన తర్వాత ఇక్కడ పరిస్థితిని ముఖ్యమంత్రికి వివరించగా ఆయన కూడా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారని చెప్పారు. ప్రమాదంలో గాయపడిన వారందరూ కోలుకుంటారని భావించినా, ప్రమాద తీవ్రత ఎక్కువ ఉన్నందుపలన కొందరు మరణించారని అమర్నాథ్ అన్నారు. దీనిపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెంటనే స్పందించి మృతుల కుటుంబాలకు 25 లక్షల రూపాయల చొప్పున పరిహారం ప్రకటించారని ఆయన తెలిపారు.

ఎమ్మెల్యే కన్నబాబు రాజు మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడంతోపాటు, వారి కుటుంబాలలో ఒకరికి ఆ కంపెనీలోనే ఉద్యోగం ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రవి పటాన్‌శెట్టి తదితరులు పాల్గొన్నారు.

కోలా గురువులుకు అభినందనలు తెలిపిన మాజీ మంత్రి బాలరాజు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ చెర్మన్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా నియమితులైన కోలా గురువులును మద్దిలపాలెంలో పసుపులేటి బాలరాజు కలిసి పుష్పగుచ్చం అందజేసి అభినందించారు. పార్టీకి గురువులు చేస్తున్న కృషిని గుర్తించి అధిష్ఠానం గురువులుకి ఈ కీలక బాధ్యతలను అప్పగించిందన్నారు. క్రమశిక్షణతో పార్టీలో పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

పార్టీ కార్యాలయంలో పెద్ద ఎత్తున అభినందనలు తెలిపారు పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు.

అభినందనలు తెలిపిన వారిలో పార్టీ నాయకులు కలదిండి బద్రినాథ్, అల్లంపల్లి రాజబాబు, రెయ్యి వెంకట రమణ, వంకాయలు మారుతి ప్రసాద్, పేర్ల విజయ్ పందర్, రాజేశ్వరి, గెడెల నాగరాజు, బొండా ఉమా మహేశ్వరరావు, సతీష్ వర్మ, నడింపల్లి కృష్ణంరాజు, చొక్కర శేఖర్, స్రీమ్, సుబ్రహ్మణ్యం, మరియదాస్ తదితరులు ఉన్నారు.

నూతన విద్యా విధానం అమలుకు పకడ్బంది చర్యలు

పాడేరు, (విశాఖ సమాచారమ్): భారత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నూతన విద్యా విధానం -2020 అమలుకు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నామని ఏటిపాక నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ టి. లక్ష్మిరాజు ఒక ప్రకటనలో తెలిపారు. భారతదేశ విద్యా విధానంలో అనేక మార్పులతో జాతీయ విద్యా విధానం 2020 తీసుకు వచ్చారని, అందులో భాగంగా 5వ తరగతి వరకు మాతృభాష లేదా స్థానిక భాషను బోధనా మాధ్యమంగా ఉపయోగిస్తామన్నారు. 8వ తరగతి నుండి సంస్కృతం, విదేశీ భాషలకు కూడా ప్రాధాన్యత ఇచ్చిందని 'త్రి భాషా సూత్రం' ప్రకారం విద్యార్థులందరూ తమ పాఠశాలలో మూడు భాషలను నేర్చుకోవాలని పాలసీ సిఫార్సు చేసినట్లు తెలిపారు. మూడు భాషల్లో కనీసం రెండు భారతీయ భాషలు ఉండాలన్నారు.

"10+2" విద్యా స్థానం లో "5+3+3+4" విద్యా విధానాన్ని తీసుకొచ్చిందని, మొదటిగా పునాది దశ: ఇది రెండు భాగాలుగా విభజించబడిందని, 3-8 సంవత్సరాల వయస్సు పిల్లలకు 3 సంవత్సరాల ప్రీస్కూల్ లేదా అంగన్‌వాడీ, తరువాత ప్రాథమిక పాఠశాలలో 1, 2 తరగతులు. రెండవది ప్రిపరేటరీ దశ: 8-10 సంవత్సరాల వయస్సు వారికి 3 నుండి 5 తరగతులు, మూడవది మధ్య దశ: 11 నుండి 13 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలకు 6 నుండి 8 తరగతులు, తదుపరి సెకండరీ దశ: 14-18 సంవత్సరాల వయస్సు వారికి 9 నుండి 12 తరగతులు ఉంటాయన్నారు. ఇది మళ్లీ రెండు భాగాలుగా విభజింపబడిందని 9, 10 తరగతులు మొదటి దశగా, 11, 12 తరగతులు రెండవ దశనుగా ఉంటుందన్నారు. ఇక ఉన్నత విద్య విషయానికి వస్తే, ఇది బహుళ నిష్క్రమణ ఎంపికలతో అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లో 4-సంవత్సరాల మల్టి-డిసిప్లినరీ బ్యాచిలర్ డిగ్రీని ప్రతిపాదించింది. ఇవి వృత్తిపరమైన రంగాలను కలిగి ఉంటాయన్నారు.

ఒక సంవత్సరం అధ్యయనం పూర్తి చేసిన తర్వాత ఒక సర్టిఫికేట్, రెండు సంవత్సరాల చదువు పూర్తయిన తర్వాత డిప్లొమా సర్టిఫికెట్, మూడు సంవత్సరాల ప్రోగ్రామ్ పూర్తయిన తర్వాత బ్యాచిలర్ డిగ్రీ సర్టిఫికెట్, నాలుగు సంవత్సరాల తర్వాత మల్టీడిసిప్లినరీ బ్యాచిలర్ డిగ్రీ సర్టిఫికెట్ లను అందిస్తాయన్నారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ 5, 8 తరగతులకు ఓపెన్ మరియు డిస్టెన్స్ లెర్నింగ్ ప్రోగ్రామ్‌లు, 10, 12 తరగతులకు సమానమైన మాధ్యమిక విద్యా కార్యక్రమాలు, ప్రీస్కూల్ నుండి గ్రేడ్ 12 వరకు వృత్తి విద్యా కోర్సులు నిర్వహిస్తారని వివరించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పాఠ్యాంశాలు, బోధనా విధానంలో సంస్కరణలు తీసుకు వచ్చారని పేర్కొన్నారు. పాఠ్యాంశాల్లోనే కోడింగ్, కంప్యూటేషనల్ స్కిల్స్ వంటి విషయాలను ప్రవేశపెట్టడం ద్వారా విద్యార్థులను క్రియేటర్‌లుగా మార్చడానికి అవకాశం ఉంటుందన్నారు.

నూతన విద్యా విధానం -2020 ఉపాధ్యాయులు వివిధ అభ్యాస పద్ధతులు మరియు ప్రయోగాలను ఉపయోగించు కునేలా చేస్తుందని, విద్యార్థులకు పరిమితులు లేకుండా ఏ సబ్జెక్ట్ లేదా స్ట్రీమ్‌ని ఎంచుకునే స్వేచ్ఛను ఇస్తుందని వివరించారు.

కోలా గురువులుకు అభినందనల వెల్లువ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షునిగా నియమింపబడ్డ కోలా గురువులుని జిల్లా పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువతో సత్కరించి, పుష్పగుచ్చం అందజేశారు 22వ వార్డు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ పోలీస్ హౌసింగ్ బోర్డ్ డైరెక్టర్ పీతల గోవింద్, పార్లమెంటరీ జనరల్ సెక్రెటరీ పీతల మహేష్, వార్డు మహిళా అధ్యక్షురాలు శశికళ, యూత్ అధ్యక్షులు ఉల్లంగుల సూరిబాబు, బీసీ సెల్ అధ్యక్షులు పైడి శ్రీనివాస్. ఎస్సీ సెల్ అధ్యక్షులు బుడుమూరి ఈశ్వరరావు, మైనారిటీ సెల్ అధ్యక్షులు నిజాముద్దీన్, సేవాదళ్ అధ్యక్షులు సానుబిల్లి కృష్ణ మరియు కన్వీనర్లు వియ్యపు అప్పారావు, రాపల, ఓమ్మీ శ్యాం, జగన్,బాషా, రమేష్. రాములమ్మ, అన్నపూర్ణ, స్వాతి, నాగమణి, జిలానిబెగం, కిరణ్ పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

కేంద్ర కార్మిక శాఖ మంత్రికి ధన్యవాదాలు తెలిపిన ఎంపీ సత్యవతి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అచ్యుతాపురం ఎస్ఈజెడ్‌లో 30 పడకల ఆసుపత్రి నిర్మాణం కొరకు నిధులు విడుదల చేయడంతో పాటు అదనంగా డాక్టర్‌లకు, స్టాఫ్‌కు కూడా వసతి కొరకు నిర్మాణాలకు అదనపు నిధులు మంజూరు చేసినందుకు కేంద్ర కార్మిక శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్‌ని అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బివి సత్యవతి కలిసి పుష్ప గుచ్చాన్ని అందజేసి ధన్యవాదాలు తెలిపారు.

మారుమూల గ్రామాలకు ఆధార్ కార్డులు జారీ చేయండి

పాడేరు, (విశాఖ సమాచారమ్): జిల్లాలో మారుమూల గ్రామాల గిరిజనులకు ఆధార్ కార్డులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. విద్యాశాఖ సౌజన్యంతో కొత్తగా సరఫరా చేసిన పదిహేను ఆధార్ మొబైల్ కిట్లను బుధవారం ఆయన కార్యాలయంలో ఆధార్ మొబైల్ యూనిట్ ఆపరేటర్లకు సంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందస్తుగా షెడ్యూలు వేసుకుని అనంతగిరి మండలం నుండి సీలేరు వరకు మారుమూల గ్రామాల్లో ఆధార్ మొబైల్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రతీ ఒక్కరికి ఆధార్ కార్డు జారీ చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా పాడేరు డివిజన్‌లో 34, రంపచోడవరం డివిజన్లో 11, చింతూరు డివిజన్లలో 5 మొబైల్ ఆధార్ కిట్లు ఉన్నాయని పి. ఎం.యు ప్రొగ్రాం అధికారి రాంగోపాల్ జిల్లా కలెక్టర్కు వివరించారు. ఇప్పటి వరకు 35 మొబైల్ ఆధార్ కిట్లు వినియోగంలో ఉన్నాయని, కొత్తగా మరో 15 మొబైల్ ఆధార్ కిట్లు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ఆపరేటర్లను ఎలా నియమిస్తున్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో బ్యూట్రీ ఐటి సొల్యూషన్స్ రీజనల్ మేనేజర్ డేవిడ్ కమలాకర్, కో ఆర్డినేటర్లు ఒ.నాగరాజు, డేవిడ్, పలువురు ఆపరేటర్లు పాల్గొన్నారు.

క్లాసిఫైడ్స్, ప్రకటనల కొరకు సంప్రదించండి
8885687610,
7981904385

HOUSE FOR SALE
Name : Sudharshan towers, 5th Floor, Flat No : 503, Kalinga nagar, Near Eastpark, Madhavadhara, Visakhapatnam-530007.
1040 SFT, With Car Parking, lift and generator.
For More Details
Cell No : 7981904385, 7763807016

28న ఆర్థిక కార్యాలయాల సముదాయం ప్రారంభం

విజయనగరం: నగరంలోని కలెక్టర్ కార్యాలయ సమీపంలో కొత్తగా నిర్మించిన ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యాలయాల సముదాయాన్ని (ఇంటిగ్రేటెడ్ ఫైనాన్స్ కాంప్లెక్స్) రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ జూలై 28న ప్రారంభించనున్నట్టు జిల్లా ఖజానా అధికారి ఆర్.ఏ.ఎస్. కుమార్ వెల్లడించారు. ఆరోజు ఉదయం 10.30 గంటలకు జరిగే కార్యక్రమానికి డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అధ్యక్షత వహిస్తారని, జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు, ఖజానా శాఖ డైరక్టర్ ఎస్.మోహనరావు పాల్గొంటారని తెలిపారు. రూ.14.30 కోట్ల వ్యయంతో మూడు అంతస్తుల్లో నిర్మించిన ఈ భవన సముదాయంలో జిల్లా ఖజానా అధికారి కార్యాలయంతో పాటు, పే అండ్ అకౌంట్స్ కార్యాలయం, ఏ.పి.ప్రభుత్వ బీమా కార్యాలయం, జిల్లా ఆడిట్ అధికారి (స్టేట్ ఆడిట్) కార్యాలయం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

మెగా బ్రాహ్మణ వివాహ వేదిక
తెలుగు బ్రాహ్మణ వధూవరుల
వివాహ పరిచయ కార్యక్రమం
విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం
9-3-16, పిఠాపురం కోలనీ, (కృష్ణా కాలేజ్ జంక్షన్, మెయిన్‌రోడ్డు) విశాఖపట్నం-530003

తేది : 06-8-2023, (ఆదివారం)
సమయం : మధ్యాహ్నం గం. 2.00 ల నుండి సాయంత్రం గం. 5.00 వరకు.
శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు, హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగుళూరు, పూణే వంటి ప్రముఖ నగరాలలో పనిచేస్తున్న సుమారు 500 మంది వధూవరుల వివరములతో...
రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు
జనహిత మ్యాట్రిమొనీ
9393949345, 8074541283
Compli

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385.